

## ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 26- 08- 2025 | సంపుటి : 16 | సంచిక : 5 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# ఆ నలుగురు తప్పకుంటారా?



- సుప్రీంతీర్పుకు ముందే ఆ నలుగురు ఎమ్మెల్యేల రాజీనామా?
- కడియం,వెంకట్రావు,దానం,పోచారం లపై స్పీకర్ వేటు వేసే అవకాశం?
- ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదలైన తర్వాతఒకేసారి రాజీనామాయోచన
- వీళ్లు రాజీనామాచేస్తే జూబ్లీహిల్స్ తో పాటు మరో నాలుగు చోట్ల ఎన్నిక?



**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :** తెలంగాణలో చర్చనీయశంగా మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం కొత్త మలుపు తిరుగుతోంది. కేసు సుప్రీం కోర్టు వరకు వెళ్లడంతో ఇక అనర్హత వేటు పడడం ఖాయమన్న ఆలోచనకు పదిమంది ఎమ్మెల్యేలు వచ్చినట్లు తెలిసింది. అయితే వారిలో కొంతమంది ఎమ్మెల్యేలు తాము ఇంకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలమే అని చెప్పుకుంటుండగా వారిలో నలుగురు మాత్రం అనర్హత వేటుకు ముందేతమ పదవులకు రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అనర్హత వేటు తప్పదని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ నలుగురు ఎమ్మెల్యేలు తమ అనుచరులతో రాజీనామాపై చర్చలు జరుపుతున్నారు.

**కడియం, వెంకట్రావు, దానం, పోచారంపై స్పీకర్ వేటు?**

బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పదిమంది ఎమ్మెల్యేల్లో నలుగురిపై తప్పకుండా వేటు పడే అవకాశం ఉందని

మిగతా 2వ పేజీలో..

## మోసం చేయండలో
# ఇద్దరూ ఇద్దరే

- ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ,రేవంత్
- హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సీఎం
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్- నీలగిరివార్త :** దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ. 15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు. బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని,ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్దషాక్ ఇవ్వటం ఖాయమని చెప్పారు. ఉస్మానియాలో

మిగతా 2వ పేజీలో..



# కోదండరామ్‌పై మొసలి కన్నీరు

- దమ్ముంటే కొదండను సిఎంను చేయాలి
- ఉస్మానియాకు వేయికోట్లు ప్రకటించాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్

**హైదరాబాద్ - నీలగిరివార్త :** ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదండరాం పట్ల రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు. రేవంత్ రెడ్డిని హీరోగా పెట్టి ఆహా నా పెళ్లంట సినిమా తీయాలని ఎద్దేవా చేశారు. ఓయూకు వెయ్యి కోట్లు ఇవ్వాలన్నారు. కోదండరామ్ సీఎం పదవికి రేవంత్ రెడ్డి కంటే అర్హుడు అన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం పదవి నుంచి దిగిపోయి కోదండరామ్‌కు సీఎం పదవి అప్పగించాలని సూచించారు. నేను రాజకీయాల్లోకి రియల్ ఎస్టేట్ దందాల కోసం రాలేదన్నారు. నేను ఏ పార్టీలో ఉన్నా ప్రజల కోసం పనిచేశానని స్పష్టం చేశారు. మా కష్టానికి, త్యాగానికి విలువ లేదా? ఎరుకుల బిడ్డ కుర్రా సత్యనారాయణకు ఎమ్మెల్సీ ఇస్తే

మిగతా 2వ పేజీలో..

## స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా
# ఉస్మానియా అభివృద్ధి



- తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు
- తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా
- మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
- ఓయూకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నిరసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్

### కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

- సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు : రేవంత్



2 లో..

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ,ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ. 90 కోట్లతో నిర్మించిన భవనాలనుసీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, భీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీ నేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు.. సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని

మిగతా 2వ పేజీలో..

## అనారోగ్య కారణాలతోనే
# ధన్‌ఖడ్ రాజీనామా!



- జగదీప్ ధన్‌ఖడ్ విషయంలో అమిత్‌షా వివరణ
- ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలపై ఖండన
- విపక్షాల తీరును తప్పు పట్టిన కేంద్ర హెూంమంత్రి
- దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమంత్రి అమిత్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపైప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్రహోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు

మిగతా 2వ పేజీలో..

## జేబులో కత్తెర పెట్టుకొని
# తిరుగుతున్న రేవంత్



- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు సెటైర్లు
- ఆశా కార్యకర్తల మహాధర్నాలో హాట్ కామెంట్స్
- సీఎం మాట్లాడే ఒక్క మాటలో కూడా బాధ్యత లేదు
- ఆరోగ్యం కాపాడే ఆశావర్కర్లకు జీతాలెందుకు పెంచవు
- ఇందిరా పార్కు వద్ద ఆశా వర్కర్ల ధర్నాకు సంఘీభావం

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త:** సీఎం రేవంత్ రెడ్డి కత్తెర జేబులో పెట్టుకొని తిరుగుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. ఆశా వర్కర్లకు ఇచ్చిన మేనిఫెస్టో హామీల మాట ప్రకారం ఆశా వర్కర్ల డిమాండ్ ల్ని వెంటనే నెరవేర్చాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే పంచాయతీరాజ్ ఎన్నికల్లో ఆశా వర్కర్లు ఏం చేయాలో తెలుసుకుని తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు ( ఆశా)సంఘం బీఆర్ టీయు అనుబంధ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ఆశావర్కర్ల జీతాల పెంపుతో పాటుగా తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు మహా ధర్నా నిర్వహించారు. ఈ మహా ధర్నా కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు హాజరై సంఘీభావం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కాపాడే ఆశావర్కర్లకు మాత్రం సీఎం రేవంత్ రెడ్డి జీతాలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఆశాలు, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు , ఎస్సీ, ఎస్టీ బీసీ హాస్టల్ అంటే ప్రభుత్వం ఎందుకు చిన్న చూపు చూస్తుందని అన్నారు. సిద్దిపేటలోని ఎస్సీ హాస్టల్ వెళ్ళినప్పుడు ఆరు నెలల నుండి మెస్

మిగతా 2వ పేజీలో..

# బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

- రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు



**కరీంనగర్- నీలగిరివార్త :** రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తలమీటింగ్‌లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న

మిగతా 2వ పేజీలో..



### ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్, మంత్రులు

- బిసి బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చ
- రాహుల్ ర్యాలీలో పాల్గొనేందుకు నేడు బీహార్‌కు

2 లో..

# మరో రేవ్ పార్టీ భగ్నం

### పట్టుబడ్డ వారిలో రాజమండ్రి డిప్యూటి తహసిల్దార్



**హైదరాబాద్- నీలగిరివార్త :** మరో రేవ్పార్టీని పోలీసులు భగ్నంచేశారు. ఈగల్ టీమ్..గచ్చిబౌలి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి రేవ్‌పార్టీ భగ్నం చేశారు. మాదాపూర్ డీసీపీ వినీత్ దీనికి సంబంధించి మీడియా సమావేశంలోవివరాలు వెల్లడించారు. రాజేశ్వరి నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్‌లో రైడ్ నిర్వహించి

మిగతా 2వ పేజీలో..

# రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

### కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



**కరీంనగర్- నీలగిరివార్త :** కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో శ్రీరాముడి పేరును ఎగతాళి చేస్తూ వస్తోందని, రాముడి పట్ల వారికి గౌరవం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బండి సంజయ్ మాట్లాడుతూ – రామసేతు కేసులో సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ కాంగ్రెస్‌నే. దశాబ్దాల పాటు– రామ మందిర తలుపులు మూసి వేసింది కూడా కాంగ్రెస్‌నే అన్నారు. రాహుల్ గాంధీ ఒకప్పుడు 'రామ్ మందిర ఉద్యమం ఓడిపోయింది' అని వ్యాఖ్యానించలేదా? హిందువులను 'హింసాత్మకులు'

మిగతా 2వ పేజీలో..

# బహ్రెయిన్‌లో మనోళ్లకు జైలు శిక్ష

- ఫుడ్ ప్యాకెట్లపై ఎక్స్‌పైరీ డేట్ మార్చి అమ్మకాలు
- తెలుగువారు సహా 12 మందికి రెండేళ్ల జైలు
- శిక్షపడ్డవారిలో నిజామబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు




2 లో..

నీలగిరి వార్త
మంగళవారం
26- 08- 2025

# ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

- అమెరికాసుంకాలపై మోడీ పరోక్ష వ్యాఖ్య
- గుజరాత్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



**అహ్మదాబాద్- నీలగిరివార్త :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరోసారి పరోక్షంగా స్పందించారు. 'ఎంత ఒత్తిడి వచ్చినా.. రైతులకు హాని జరగనివ్వం' అని చెప్పారు. సోమవారం అహ్మదాబాద్ లో రూ.5,400 కోట్ల విలువైన పలు ప్రాజెక్టుల పనులను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు-చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. అమెరికా సుంకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంత ఒత్తిడి వచ్చినా.. తమ ప్రభుత్వం తట్టు-కునే బలాన్ని పెంచుకుంటూనే ఉంటుందని అన్నారు. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులకు ఎటు-వంటి హాని జరగనివ్వదని అన్నారు. నేడు ప్రపంచంలో, ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రయోజనాల ఆధారంగా రాజకీయాలు చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ అహ్మదాబాద్ గడ్డ మీద నుంచి చెబుతున్నా.. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులు.. అందరికీ, నేను మీకు పదే పదే హామీ ఇస్తున్నా. మీ ప్రయోజనాలు మోడీకి అత్యంత ముఖ్యమైనవి. ఎంత ఒత్తిడి వచ్చినా, తట్టు-కునే శక్తిని మనం పెంచుకుంటూనే ఉంటాం అని చెప్పారు. కాగా, రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలంటూ డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై భారీ సుంకాలు విధించాడు. రెండు సార్లు 25 శాతం చొప్పున మొత్తం 50 శాతం అదనపు సుంకాలను విధించాడు. తాము చెప్పినట్లు-వినకపోతే.. భారత్ మరిన్ని సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

- సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు
- ఓయూ పర్యటనలో బిఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్



**హైదరాబాద్- నీలగిరివార్త :** ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని, అయినా.. ఎందుకు అంత శునకా నందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కోదండరామ్‌పై మొసలి కన్నీరు

మొదటిపేజీ తరువాయి..

అడ్డుకున్నారని అన్నారు. మేము కోదండరామ్ ను అడ్డుకోలేదు. మా గొంతుకోయడం కోసం కోదండరామ్ ను రేవంత్ రెడ్డి అడ్డుపెట్టారన్నారు. కోదండరామ్ తో రేపు పొద్దున మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కోదండరామ్ ను నిలబెట్టాలని సవాల్ విసిరారు. కోదండరామ్‌ను లిటిగేషన్‌లో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు.సీఎం కుర్చీని గౌరవించాలంటున్న రేవంత్ రెడ్డి మంత్రి పదవిని, వైస్ ఛాన్సలర్ పదవిని ఎందుకు గౌరవించడం లేదన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.3 లక్షల 50 వేల 520 కోట్లు అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు. పార్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ఆత్మబలిదానాలు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయటపడిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. జీవో29 పేరు మీద రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. కోర్టుల్లో ఉన్న అంశాల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. కోర్టులను, కోర్టు తీర్పులను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని సీఎం చేసేందుకు నిరుద్యోగులు బస్సులు వేసుకుని రాష్ట్రం మొత్తం తిరిగారు. 60వేల ఉద్యోగాలు రేవంత్ రెడ్డి గుర్తించిన ఉద్యోగాలా? సృష్టించిన ఉద్యోగాలా? అని ప్రశ్నించారు. హెచ్‌సీయూలో రేవంత్ రెడ్డి చంపింది ఏనుగులు, సింహాలను కాదు జింకలు, నెమళ్లను చంపారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డికి భయం మొదలైంది. ఉస్మానియా భూములను బీఆర్ఎస్ ప్లాట్లు చేసుకుని అమ్ముకుంటారని రేవంత్ రెడ్డి అంటున్నారు. గచ్చిబౌలి భూములను ప్లాట్లు-చేసి అమ్ముకున్నది ఎవరో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

## మరో రేవ్ పార్టీ భగ్నం

మొదటిపేజీ తరువాయి..

ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని,అరెస్ట్ అయిన వారిలో డ్రగ్ ఫెడ్లర్లు తేజ, విక్రమ్ తోపాటు, ముగ్గురు వినియోగదారులు నీలిమ, పురుషోత్తం, భార్గవ్ ఉన్నారు. ట్రాన్స్‌పోర్టర్ చందన్ కూడా వీరిలో ఉన్నారని డీసీపీ చెప్పారు. నిందితుల నుండి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, 20 గ్రాముల కొకైన్, 08 ఎక్స్టసీ పిల్స్, మూడు గ్రాముల ఎండిఎంఏ సీజ్ చేశామని డీసీపీ తెలిపారు. ఈ కేసులో బెంగళూరుకు చెందిన రాహుల్, మణిదీప్ ఇద్దరు పరారీలో ఉన్నారని అన్నారు.విక్రమ్, తేజ, నీలిమ డ్రగ్స్ ప్రొక్యూర్ చేసి గోవా, రాజమండ్రిలలో రేవ్ పార్టీలు నిర్వహించేవారు. తేజ న్యూ ఇయర్ సందర్భంగా గోవాలో ఒక రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. అందులో నీలిమ కూడా ఉన్నారు. పట్టుబడ్డ నిందితులు ప్రతిసారీ రేవ్ పార్టీకి రాహుల్ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసేవారు. ఈ కేసులో పట్టుబడ్డ డ్రగ్ ఫెడ్లర్ విక్రమ్.. మల్నాడు రెస్టారెంట్ సూర్యకు స్నేహితుడు.అని డీసీపీ తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు మణిదీప్ డిప్యూటీ తహసిల్దార్. మణిదీప్ రాజమండ్రిలో ఉంటూ, రాజమండ్రితో పాటు గోవాలో పార్టీలు అరెంజ్ చేస్తాడు. రాజమండ్రిలో మణిదీప్‌కు సొంత ఫాంహౌస్ ఉంది. అక్కడ కూడా రేవు పార్టీలు ఏర్పాటు చేశాడు. నీలిమకు, తేజకు మణిదీప్ డ్రగ్స్ అలవాటు చేశాడు. విక్రమ్, నీలిమ ఐటీ ఉద్యోగులు. తేజకు క్లౌడ్ కిచెన్ బిజినెస్ ఉంది. బిజినెస్‌లో లాభాలు రాకపోవడంతో రేవు పార్టీ అరెంజ్ చేస్తున్నారు. బెంగళూరుకు చెందిన రాహుల్ కు నైజీరియన్ మైక్ డ్రగ్స్ సప్లయ్ చేసాడు. తేజా డబ్బులు ఇస్తే చందన్ డ్రగ్స్ తీసుకు వస్తాడు. బ్లూటో థియాన్ ఇంజెక్షన్ మాటున ఈ డ్రగ్స్ తీసుకు వచ్చారు.

## బహ్రెయిన్‌లో మనోళ్లకు జైలు శిక్ష

- ఫుడ్ ప్యాకెట్లపై ఎక్స్‌పైరీ డేట్ మార్చి అమ్మకాలు
- తెలుగువారు సహా 12 మందికి రెండేళ్ల జైలు
- శిక్షపడ్డవారిలో నిజామబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు

**నిజామాబాద్-నీలగిరివార్త:** బహ్రెయిన్‌లో కాలం చెల్లిన ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై తెలుగువారితో సహా 12 మంది ప్రవాసీయులకు రెండేళ్ల జైలు శిక్ష పడింది. అలాగే దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించారు. ఆహార భద్రతా ప్రమాణాలను గల్ఫ్ దేశాలన్ని ఖచ్చితంగా పాటిస్తూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తాయి.అయినా కొందరు వ్యాపారస్థులు అక్రమాలకు పాల్పడుతుంటారు. ఆ అక్రమాలు వెలుగులోకి వచ్చినపుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. అరబ్బు దేశానికి పని చేయడానికి వచ్చిన ఓ పంజాబ్ యువకుడు తను పని చేస్తున్న సంస్థలోని లొసుగులపై ఫిర్యాదు చేశాడు. దాంతో తెలుగువారితో సహా మరో 19 మంది జైలు పాలయ్యారు. బహ్రెయిన్‌లోని ఒక ప్రముఖ ఆహార సామాగ్రి సరఫరా సంస్థలో పని చేస్తున్న తెలుగు వారితో సహా మొత్తం 19మంది భారతీయులు ఫుడ్‌ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై రెండేళ్ల జైలు శిక్షను అనుభవించనున్నారు. వీరిలో తెలంగాణకు చెందిన వారున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల జిల్లాలకు చెందిన ఒక్కొకరు చొప్పున మొత్తం అయిదుగురు తెలంగాణ ప్రవాసీయులకు బహ్రెయిన్ హైకోర్టు రెండేళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. ఒక యువకుడు కొద్ది కాలం క్రితం బహ్రెయిన్ లోని సదరు ఆహార సంస్థలో కార్మికుడిగా పని చేయడానికి వచ్చాడు. అయితే తాను ఆశించిన పని లభించకపోవడంతో ఆగ్రహం పెంచుకున్నాడు. ఆహార గిడ్డంగిలో ఆహార ప్యాకెట్లపై గడువు ముగింపు తేదీలను మారుస్తూ మోసాలకు పాల్పడుతున్నారని వీడియో రికార్డింగ్ చేసి నేరుగా బహ్రెయిన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్, మంత్రులు

- బిసి బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చ
- రాహుల్ ర్యాలీలో పాల్గొనేందుకు నేడు బీహార్‌కు

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త:**



ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి,డిప్యూటి సిఎం మల్లు భట్టి క్రమార్క, పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరులు ఢిల్లీ చేరుకున్నారు. బిసి బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చించనున్నారు. అలాగే సీనియర్ లాయర్, ఎంపి అభిషేక్ సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్ రెడ్డిలతో చర్చిస్తారు. అలాగే మంగళవారం బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ర్యాలీలో సిఎం తదితర మంత్రులు పాల్గొంటారు. ఇకపోతే వెనుకబడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసులో ఇంప్లీడ్ కానుందని సమాచారం. రాష్ట్రపతి గవర్నర్ కు పంపిన బిల్లుల ఆమోదంపై రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఆరు నెలల క్రితం బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. దానిని గవర్నర్ కు పంపగా.. ఆయన కేంద్ర హోంశాఖ ద్వారా రాష్ట్రపతికి పంపారు. తమిళనాడు, కేరళ కేసుల్లో తెలంగాణ కూడా ఇంప్లీడ్ కావాలని బావిస్తోంది. ఈ మేరకు సుప్రీంకోర్టుద్వారా కేంద్రపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించనుంది. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. న్యాయ నిపుణులతో చర్చించనున్నట్టు- తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఎంపిక చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సభ్యులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఢిల్లీ వెళ్లారు. ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ఈ మంత్రులకు పర్సనల్ గా కాల్ చేసి ఢిల్లీకి రావాలని కోరారు. దీంతో వరంగల్ పర్యటనలో ఉన్న సీతక్క, కరీంనగర్ పాదయాత్రలో ఉన్న పొన్నం ప్రభాకర్ సహా మిగిలిన మంత్రులు హుటాహుటిన ఢిల్లీ బయల్దే రివెళ్లారు. అక్కడ న్యాయ కోవిదులతో చర్చించి సుప్రీంకోర్టు లో పెండింగ్ లో ఉన్న కేరళ, తమిళనాడు కేసులో ఇంప్లీడ్ కానున్నారు. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు విధించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఏర్పాట్లు- పూర్తి చేసింది. 2023 డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ సూచన మేరకు కులగణన నిర్వహించి బీసీల లెక్క తేల్చింది. ఈ మేరకు 42??? రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. దీనిని ఎలాగైనా అమల చేయాలని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాయడంతోపాటు- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా సైతం నిర్వహించింది. పార్లమెంటు-లో నిరసన వ్యక్తం చేసింది. రాష్ట్రపతిని కలిసి నేరుగా విజ్ఞప్తి చేసేందుకు ప్రయత్నించగా అపాయింట్ మెంట్ దొరకలేదు. వీలైనంత త్వరగా బీసీ రిజర్వేషన్లను కొలిక్కి తేవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

## అనారోగ్య కారణాలతోనే ధన్‌ఖడ్ రాజీనామా!

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు.

## జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్న రేవంత్

మొదటిపేజీ తరువాయి..

బిల్లులు, ఏడు నెలల నుంచి కాస్మోటిక్ ఛార్జీలు లేవని తెలిపారన్నారు. తద్వారా ఆరు గ్యారంటీల గతి ఏమైందో? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన గ్రీన్ ఛానల్ గతి కూడా అదే మాదిరిగా ఉందని, ఏ మాటచెప్పినా అతీగతీ లేదన్నారు. రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రిగా మాట్లాడే మాటల్లో, ఇచ్చే మాటకు, ఒక స్పష్టత బాధ్యత లేదని, అంతా అయోమయం, ఆగమాగం, సగంసగంగా ఉందని విమర్శించారు. ఆశాలకు తక్షణమే ఫిక్స్డ్ వేతనం ఇస్తామన్న హామీకి రెండేళ్లయినా తక్షణం కనబడలేదన్నారు.ఇకనైనా ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే మాట్లాడే మాటకు ఒక భరోసా, బాధ్యత, నమ్మకం ఉండాలన్నారు. ప్రజల కోసం తాము చేసే సేవ, పనిలో ప్రజల మనల్ని పొందే విధంగా ఉండాలన్నారు. విమర్శించడం మానుకోవాలన్నారు.

## రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

మొదటిపేజీ తరువాయి..

అని అన్నది కాంగ్రెస్‌నే అని గుర్తుచేశారు.రామ్‌మందిర ప్రాణప్రతిష్ఠకి కూడా హాజరుకావడానికి నిరాకరించింది అదే పార్టీ అని ఆరోపించారు. ఇక ఇప్పుడు రాముని పేరు ప్రస్తావిస్తున్న బీజేపీని కాంగ్రెస్ ఎగతాళి చేస్తోందని, ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు రాముని అవమానించడం అలవాటే. కానీ బీజేపీకి రాముడు అంటే ప్రాణం, విశ్వాసం. రాముడు రాజకీయాల కోసం కాదు... ఈ దేశపు గుండె చప్పుడు అని ఆయన స్పష్టం చేశారు. రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ వంటి సందర్భాల్లో కాంగ్రెస్ వైఖరి ప్రజలు మర్చిపోలేరని, రాముని పట్ల ఉన్న ఆప్యాయతను బీజేపీ ఎప్పటికీ రాజకీయం చేయదని బండి సంజయ్ పునరుద్ఘాటించారు.

## బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

మొదటిపేజీ తరువాయి..

వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు .దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. .అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతాకాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .

# ఆ నలుగురు తప్పకుంటారా?

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. వారిలో కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి లపై స్పీకర్ వేటు వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. కడియం శ్రీహరి తన కూతురు గెలుపుకోసం కాంగ్రెస్ కండువా కప్పుకుని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి తరపున ప్రచారం చేయడంతో పాటు ఇటీవల స్వయంగా తాను కాంగ్రెస్ లో చేరినట్లు చెప్పడంతో ఆయనపై వేటు పడే అవకాశం ఉంది. దీంతో ఆయన ముందుగానే రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నారు. అంతేకాదు తను తప్పకుండా గెలుస్తానన్న నమ్మకం కూడా ఉందట. అందుకే ఆయన రాజీనామాకు సిద్ధమయ్యారని తెలుస్తోంది.

### వీళ్లు రాజీనామా చేస్తే జూబ్లీహిల్స్‌తో పాటు ఎన్నిక?

ఇక ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరడమే కాకుండా మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉండి కాంగ్రెస్ టికెట్ పై ఎంపీగా పోటీ చేశారు. దీంతో ఆయనపై కూడా వేటు పడే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో ఆయన కూడా ముందే రాజీనామాకు సిద్ధమవుతున్నారు. ఇక తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస రెడ్డిలు కూడా అదే బాటలో నడుస్తున్నారు. వారిలో పోచారం తను రాజీనామా చేసి తన కొడుకుకు టిక్కెట్ ఇప్పించుకోవాలని చూస్తున్నారు. తద్వారా తను రాజీనామా చేసినట్లు అవడమే కాకుండా తన కొడుకును గెలిపించుకున్నట్లవుతుందని భావిస్తున్నారు. తెల్లం వెంకట్రావు ముందునుంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా ఉన్నారు. దీంతో ఆయన కూడా రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్ టికెట్ మీద గెలుస్తానన్న ధీమాతో ఉన్నారట.ఒకవేళ వీళ్లు రాజీనామా చేస్తే జూబ్లీహిల్స్ ఉపఎన్నికతోపాటు మరో నాలుగు ప్రాంతాల్లో ఎన్నిక వచ్చే అవకాశం ఉంటుంది. లేదంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత దాని పరిస్థితిని చూసి వీళ్లు రాజీనామా చేసే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి.

### ఉప ఎన్నిక షెడ్యూల్ తర్వాత రాజీనామా?

ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదలైన తర్వాత నలుగురు ఒకేసారి రాజీనామా చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. దీని వల్ల ఒకే సమయంలో అన్ని చోట్ల ఉప ఎన్నికలు వస్తాయని, అప్పుడు కాంగ్రెస్‌పై ఒత్తిడి తగ్గుతుందని వారు భావిస్తున్నారు. ఇక మిగిలిన ఆరుగురు మాత్రం రాజీనామాచేసే యోచనలో లేరు.వీరంతా టెక్నికల్గా తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలమే అని చెప్పుకొంటున్నారు.అయితే బీఆర్ఎస్ మాత్రం వారిని పార్టీ మారిన వారిగానే భావిస్తోంది. దీంతో ఆ ఆరుగురి విషయంలో సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది తేలాల్సి ఉంది. ఒక వేళ రాజీనామాలు చేస్తే ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు అనివార్యం అవుతాయి. ఈ ఉప ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాల భవిష్యత్తును ప్రభావితం చేసే అవకాశాలున్నాయి.రాజీనామాకు సిద్ధమైన ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటూ ఈ నలుగురి గురించి సోషల్ మీడియాలో భారీగా పోస్టులు వైరల్ అవుతున్నాయి.

## మోసం చేయండలో ఇద్దరూ ఇద్దరే

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు-బడులు, పరిశ్రమలు, విభజన హామీలు - అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు-కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా ఉస్మానియా అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలందిస్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ- అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారని అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం
26.08.2025


# సమాచార హక్కు చట్టం సాధన కమిటి

## ఎల్కతుర్తి మండల అధ్యక్షుడిగా ఎర్రోల్ల సతీష్ కుమార్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 25**



సమాచార హక్కు చట్టం ఎల్కతుర్తి మండల అధ్యక్షునిగా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రోల్ల సతీష్ నీ నియమిస్తూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు ఈ కమిటీ ప్రజల కులాలు ప్రవేశించేందుకు మరియు సమాచార హక్కు చట్టం ఆర్టిఐ ద్వారా ప్రభుత్వాన్ని ఇబ్బందాల ప్రకారం పౌరులకు లభించాల్సిన ప్రయోజనాలను పొందడంలో సహాయపడేందుకు కృషి చేస్తుంది ముఖ్యంగా శివ శక్తి మరియు అసూ శక్తి రంగాలలో పనిచేస్తున్న ప్రజల గృహ కుటుంబ సమస్యలు పరిష్కరించేందుకు మరియు వారి సంక్షేమానికి నిబద్ధతగా పనిచేస్తుంది ఈ సందర్భంగా తన నియామకం పట్ల ఎర్రోల్ల సతీష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కమిటీ విధానాలను పటిష్టం చేయడంలో మరియు ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించడంలో తన పూర్తి సేవను అంకితంగా ఉపయోగించుకుంటానని తెలిపారు అదేవిధంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ కిబిరాష్ట్ర అధ్యక్షులు సురా స్రవంతికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పల్లె సతీష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు


# వైన్స్ షాపుల టెండర్లలో కల్లుగీత కార్మికులకు 25% కేటాయించాలి

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిదగోపి డిమాండ్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 25 :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వైన్స్ షాపుల టెండర్ లో గీత కార్మికులకు 25 శాతం రిజర్వేషన్ కల్పించాలని గౌడలకు వ్యక్తిగతంగా కాకుండా కల్లుగీత సహకార సంఘాలకు వైన్స్ షాపులు కేటాయించాలని దీనివల్ల ఎక్కువ మంది గీత కార్మికులకు లబ్ధి చేకూరుతుందని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి ప్రభుత్వాన్నికి డిమాండ్ చేశారు.

సోమవారం నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో సంగారెడ్డి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఏ అంజాగౌడ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా బ్రాండ్ షాపుల నిర్వహణలో గీత కార్మికులకు 25 శాతం టెండర్లలో రిజర్వేషన్ కల్పించే విధంగా అలాగే సొసైటీలకు అప్పగించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో సవరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గత సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లష్కర్ లో కాటమయ్య రక్షణ కిట్టు పంపిణీ సందర్భంగా హామీ ఇచ్చిన ప్రకారం గీతలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తాటి ఈత చెట్ల పెంపకానికి 560 జీవో ప్రకారం ప్రతి గ్రామానికి 5 ఎకరాల భూమి ఇవ్వాలని అలాగే చెరువు కుంటలు కట్టల కుంట మొక్కలు నాటాలని ప్రైవేటు వెంచర్లలో లేఅవుట్ నిబంధనలో తాటిగీత చెట్లు పెంచే విధంగా చర్యలు చేపడతామన్న హామీని నిలబెట్టుకోవాలని వృత్తి పెన్షన్ను 5 వేలకు పెంచాలని కల్లుగీత కార్పొరేషన్ కు 5000 కోట్ల రూపాయల నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్రంలోని గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని నీరా ప్రాజెక్టును హైదరాబాద్ కే పరిమితం కాకుండా జిల్లాలో నియోజకవర్గ స్థాయి వరకు విస్తరించి చదువుకున్న గౌడ నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి తాటి ఈత ఉత్పత్తులు ప్రోత్సహించి కల్లుగీత వృత్తిలోకి కొత్త తరం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని బెల్ట్ బ్రాందీ షాపుల వల్ల కల్లుగీత వృత్తి దెబ్బ తింటుందని వృత్తి ఉపాధి పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపులను నిరోధించి కల్లులో ఉన్న పోషక విలువలను ప్రభుత్వమే ప్రచారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ భూమా గౌడ్ ,ఉపాధ్యక్షులు గోగుకుల లక్ష్మా గౌడ్ ,నారాయణఖేడ్ మండల నాయకులు ఈడిగి రామా గౌడ్ ,ఈడికి యాదగిరి గౌడ్, నిజాంపేట్ మండల నాయకులు ఈడిగి బాగా గౌడ్, అలిగే జీవన్ ,తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ పట్టణ యువజన విభాగ అధ్యక్షుడు బోయ రాజు జన్మదిన వేడుక ఘనంగా నిర్వహణ

**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (25 ఆగస్టు )**

ఎమ్మిగనూరు పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు బోయ రాజు పుట్టినరోజు వేడుక పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు, మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించబడింది. జన్మదిన వేడుకలో ముందుగా బోయ రాజు పూలమాలతో సత్కారం చేసి, కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడి, బోయ రాజు పార్టీ కోసం కష్టపడుతున్న తీరు ప్రశంసనీయం అని అన్నారు.

వారి కృషి, నాయకత్వ నైపుణ్యం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న అంకితభావం అందరికీ ఆదర్శమని అభిప్రాయపడ్డారు.

వేడుకలో ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు %a% మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్, జిల్లా చేనేత విభాగ అధ్యక్షుడు యం.కె. శివ, పట్టణ వైసీపీ ఉపాధ్యక్షుడు బి. బజారి రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, 18వ వార్డు ఇన్‌చార్జ్ బోయ సోమేశ్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎన్. యండి. షరీఫ్, నందవరం మండల యువజన విభాగ అధ్యక్షుడు సూర్యప్రకాశ్ రెడ్డి, పార్టీ నాయకులు జగన్ రఫీక్, పంజాబి సైఫుల్లా, హుస్సేన్, రజాక్ తదితరులు పాల్గొని బోయ రాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం

- మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్నది ప్రజాహితయాత్ర కాదు పిచ్చియాత్ర
- కరీంనగర్ జిల్లాలో కాంగ్రెసునీ ఖతం చేసే యాత్ర
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి
- ప్రొద్దున లేస్తే ప్రజలకు ఏం చేయాలని తప్పించే కరీంనగర్ ముద్దుబిడ్డ బండి సంజయ్
- హిందూ ధర్మం కోసం సనాతన ధర్మ కోసం నిరంతరం పోరాడే పార్టీ బిజెపి పార్టీ
- ఈ విధంగా మాట్లాడే బిఆర్ఎస్ పార్టీ గెస్ట్ హౌస్ లో రెస్ట్ తీసుకుంటుంది
- భారతీయ జనతా పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 25**





ప్రజాహిత పాదయాత్రలో భాగంగా కరీంనగర్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బండి సంజయ్ పైన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను మండల సర్కిల్లో దహనం చేయడం జరిగింది అనంతరం శ్రీకాంత్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ మహేష్ గౌడ్ చేస్తున్నది ప్రజాహిత యాత్ర కాదు ఇది ఒక పిచ్చి యాత్ర ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలను అవమానించే యాత్ర అని మహేష్ కుమార్ గౌడ్ పై నిప్పులు చెరిగారు కచ్చితంగా మహేష్ కుమార్ గౌడ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి పొద్దున లేస్తే ప్రజలకు ఏం చేయాలో అని తపించే కరీంనగర్ ముద్దుబిడ్డ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ జిల్లా అభివృద్ధికి సుమారు ఎనిమిది వందల కోట్లు తీసుకువచ్చిన ఘనత బండి సంజయ్ ది ఆరు గ్యారెంటీలు అంటిరి మీ ప్రభుత్వం కనీసం రాజీవ్ యువ వికాస పథకం నిరుపేద చదువుకున్న విద్యార్థులకు జాడ పత్తా లేకుండా పోయింది ఫ్రీ బస్సు అని చెబుతూనే పండుగలకు అడ్డగోలుగా ఇష్టం వచ్చినట్లుగా చార్జీలు పెంచుతున్నారు మీరు ఇచ్చిన హామీలు పేద ప్రజలకు అందుతున్నాయ అని కాకుండా ఇలా ఒక వ్యక్తి మీద బండి సంజయ్ పై ఇలా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు మేము భారతీయ జనతా పార్టీ కార్యకర్తలమని మల్లొకసారి గుర్తు చేస్తున్నాను ఈ విధంగా తల పొగురుతూ మాట్లాడినటువంటి బిఆర్ఎస్ పార్టీ గెస్ట్ హౌస్ కే పరిమితం అయింది నువ్వు కూడా ఇలాంటి పోకడలకు పోతే నువ్వు నీ పార్టీకి ఇలాంటి గతి పట్టే దుస్థితి నీ వల్లే అవుతుంది అని హెచ్చరిస్తున్నాను చివరగా ఎస్సీ మోర్చ చదిరం రాకేష్ మేము రోజు స్నానం చేస్తాము గుడికిపోతాం బొట్టు పెట్టుకుంటాం నా బొట్టు చెమటకు పోయింది అని ఎద్దేవా చేస్తున్నావు నీలాంటివారు గుడికి పోయేది బొట్టు పెట్టుకునేది మీరు రాజకీయాలలో ఎదగాలి అని మీ స్వార్థంగా తరచూ చేసే పని కానీ మా బండి సంజయ్ మాత్రం మా కరీంనగర్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే తను పోయే ప్రతి దేవాలయాలను సనాత ధర్మాన్ని కాపాడే గొప్ప వ్యక్తి నువ్వు బిసి అయి ఉండి అసలు బిసిల గూర్చి నీతో మాట్లాడడం సుద్ధ దండగ ఇప్పటికైనా నోరు అదుపులో ఉంచుకొని బండి సంజయ్ పైన కారుకూతలు మాని ఆరు గ్యారంటీలపైన దృష్టి పెడితే బాగుంటది అని అన్నారు ఈ కార్యక్రమంలో కుడితాడి చిరంజీవి జానగం కిష్టయ్య చిరురాల వెంకటేష్ ఎర్రగొల్లా రాజు అల్లి కుమార్ పోలు కోటి కృష్ణంరాజు శివసేన తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# హద్దు'లు దాటిన టీడీపీ నేత కబ్జా


- ఎమ్మిగనూరులో 92 సెంట్ల భూమి ఆక్రమణ
- సర్వే నంబర్ మార్చి మ్యాప్లైనే ప్లాట్ల విక్రయాలు
- మున్సిపల్ అధికారులకు మామూళ్లు ఇచ్చినట్లు ప్రచారం
- మున్సిపల్ భూమి అంటూ ఏర్పాటు చేసిన బోర్డు తొలగింపు

**నిలగిరి వార్త: ఆగస్టు 25**

ఎమ్మిగనూరుటౌన్: అధికారంలో ఉన్నాం కదా ఏదైనా ఆక్రమించవచ్చు.. ఏమైనా చేయొచ్చు.. ఆక్రమించిన దాన్ని ప్లాట్లు వేయకుండానే స్కెచ్ ప్లాన్ మీదే విక్రయించవచ్చు అనుకున్నాడు ఓ టీడీపీ నాయకుడు. స్థానిక ఎమ్మెల్యే సైతం తనకు అండగా ఉన్నాడు అం టూ మున్సిపాలిటీకి చెందిన ఖాళీ స్థలాన్ని కబ్జా చేశారు. అందులో రాళ్లు పాతించకుండా పేపర్లలో ప్లాట్ల నంబర్లు వేసి విక్రయించాడు. కబ్జా చేసిన భూమి ఎమ్మిగనూరు పట్టణంలోని మైనారిటీ కాలనీ వద్ద మున్సిపాలిటీకి చెందిన ఖాళీ స్థలం.

### కబ్జా ఇలా..

మైనారిటీ కాలనీలోని సర్వే నంబర్ 157 పక్కనే తన కున్న కొద్ది భూమిలో ప్లాట్లు వేసి విక్రయించేందుకు టీడీపీ నాయకుడు వెంచర్ వేశాడు. దాని పక్కనే మున్సిపాలిటీకి చెందిన ఖాళీ స్థలం 157 డీ 2లో 92 సెంట్లు ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ భూమి కూడా తనదే అంటూ ప్లాట్లు వేసి విక్రయించేందుకు టీడీపీ నాయకుడు పన్నాగం పన్నాడు. విషయం తెలిసి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆస్థలం మున్సిపాలిటీకి చెంది నదంటూ బోర్డ్ ఏర్పాటు చేశారు. అయితే తాను కబ్జా చేసిన భూమిలో వేసిన వెంచర్ వ్యవహారం కొనుగోలు దారులకు తెలుస్తుందని మున్సిపల్ అధికారులు ఏర్పా టు చేసిన బోర్డు తొలగించేశాడు. ఇలా ఒకటి కాదు నాలుగైదు సార్లు మున్సిపల్ అధికారులు పాతిన బోర్డు తొలగించాడు. 157 డీ2లో ఉన్నది తన భూమి అని కొనుగోలుదారులకు చెప్పి మ్యాప్లోని స్కెచ్ను చూపించాడు. అయితే ఈ భూమిని సర్వే చేయాలం టూ అధికారులు జూలై 18న తహసీల్దార్ కు లేఖ పం పారు.



అధికారులకుని టీడీపీ నాయకుడు రూ.5లక్షలు ముట్టజెప్పినట్లు పట్టణంలో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే విలువైన 92 సెంట్ల భూమిని ప్లాట్లుగా ప్లాన్ స్కెచ్లో విభజించి అమ్మేశాడు.

### అధికారులపై ఒత్తిళ్లు

కబ్జా చేసిన 92 సెంట్ల భూమిపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండా చూడండి అంటూ టీడీపీ నాయ కుడు ప్రతి రోజూ మున్సిపల్ అధికారులపై ఒత్తిడి తెస్తున్నాడు. మైనారిటీ కాలనీ వాసుల కోసం 92 సెంట్ల భూమిని మున్సిపల్ అధికారులు రిజర్వ్ చేశారు. అయితే ఆ స్థలాన్ని కబ్జా చేసి విక్రయిం చినా, ఆక్రమిత భూమిలో పెట్టిన బోర్డు తొలగి స్తున్నా టీడీపీ నాయకుడిపై ఎలాంటి చర్యలు తీసు కోకపోవడం పట్ల కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్ముందు మరిన్ని భూ కబ్జాలు సాగే విధంగా అధికారులే కల్పిస్తున్నారన్న అనుమానా లను పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

### చట్టపరంగా చర్యలు తప్పవు

మున్సిపల్ ఖాళీ స్థలాలపై సర్వే చేయించి వాటికి శాశ్వత హద్దులు ఏర్పాటు చేశాం. ఆయా స్థలాలను పరిరక్షిస్తాం. మైనారిటీ కాలనీ వద్ద భూకబ్జా చేసిన అంశంపై సర్వే చేయించి తగిన చర్యలు తీసుకొం టాం. స్థలాలను ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తప్పవు.

- "గంగిరెడ్డి", మున్సిపల్ కమిషనర్, ఎమ్మిగనూరు.

# ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

## అమెరికాసుంకాలపై మోడీ పరోక్ష వ్యాఖ్య

## గుజరాత్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకుశ్రీకారం

**అహ్మదాబాద్,ఆగస్ట్25నీలగిరి వార్త**


అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరోసారి పరోక్షంగా స్పందించారు. 'ఎంత ఒత్తిడి వచ్చినా.. రైతులకు హాని జరగనివ్వం' అని చెప్పారు. సోమవారం అహ్మదాబాద్ లో రూ.5,400 కోట్ల విలువైన పలు ప్రాజెక్టుల పనులను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. అమెరికా సుంకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంత ఒత్తిడి వచ్చినా.. తమ ప్రభుత్వం తట్టు-కునే బలాన్ని పెంచుకుంటూనే ఉంటు-ందని అన్నారు. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులకు ఎటు-వంటి హాని జరగనివ్వదని అన్నారు. నేడు ప్రపంచంలో, ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రయోజనాల ఆధారంగా రాజకీయాలు చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ అహ్మదాబాద్ గడ్డ మీద నుంచి చెబుతున్నా.. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులు.. అందరికీ, నేను మీకు పదే పదే హామీ ఇస్తున్నా. మీ ప్రయోజనాలు మోడీకి అత్యంత ముఖ్యమైనవి. ఎంత ఒత్తిడి వచ్చినా, తట్టు-కునే శక్తిని మనం పెంచుకుంటూనే ఉంటాం అని చెప్పారు.

కాగా, రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలంటూ డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై భారీ సుంకాలు విధించాడు. రెండు సార్లు 25 శాతం చొప్పున మొత్తం 50 శాతం అదనపు సుంకాలను విధించాడు. తాము చెప్పినట్లు- వినకపోతే.. భారత్ మరిన్ని సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# బాధిత కుటుంబన్ని పరమర్శించి నివాళులర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకెపెల్లి గ్రామంలో ఇటీవల మరణించిన "రిపోర్టర్ నర్సింగోజు రాంకిషన్ భార్య లక్ష్మి" పెద్దకర్మ సందర్భంగా, వారి చిత్రపటానికి పూలు వేసి, నివాళులర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గుడిసె సదానందం బండారి శ్రీనివాస్ రాము గౌడ్ నల్ల సతీష్ రెడ్డి అయిత వెంకటేశం ప్రకాష్ అన్నాడి సతీష్ రెడ్డి సాయి గౌడ్ ఆదిత్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# ఆర్థిక దివాళా పై ఎన్నాళ్లీ మౌనం !

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ తిరి రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం కూడా ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డోగోలుగా కిలో కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీలు వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు.దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు. మోడీ మొదలుకుని చంద్రబాబు,రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ధి పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దత కు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజ సమా కాదా అన్నదే ముఖ్యం. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించాలి. చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధుల కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పులకప్పగా మారింది. ఇలాంటి పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ధి పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి.

# బిజెపిలో కొత్తతరానికి ప్రాధాన్యం

## - రాంమాధవ్‌కు అవకాశ దక్కేనా?

**న్యూఢిల్లీ,ఆగస్ట్25నీలగిరి వార్త**

భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్దాంతపరమైన నిబద్దతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాటపడుతున్నారు. అధికారం చేపట్టిన గత పదకొండేళ్లుగా మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వంయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాధాకృష్ణన్ ఎంపిక చేశారు. ఇదో రకంగా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో జరిగిన వ్యవహారంగా చూడాలి. అలాగే ఇప్పుడు బిజెపి అధ్యక్ష బాధ్యతలు ఎవరికి కట్టబెడతార్నది చూడాలి. మోడీ అనుయాయులకా లేక, పార్టీని నమ్ముకున్న వారికా అన్నది తెలియాలి. ఇప్టపికే అధ్యక్ష పదవిని పూర్తి చేసుకున్న నడ్డా స్థానంలో ఎవరన్నది తేలడం లేదు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కారణంగా నడ్డాను కొనసాగించారు. రాధాకృష్ణన్ లాగా ఇప్పుడు కొత్త తరం ఎవరైనా వస్తారా అన్న చర్చ సాగుతోంది. తెరవెనక్కి పోయిన రాంమాధవ్ లాంటి వారిని మళ్లీ ముందుకు తీసుకుని వస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆయన సమకాలీన వ్యవస్తలపై బాగా పట్టు ఉండడంతో పాటు, ఆర్ఎస్ఎస్ మనిషి. అయితే ఏదైనా మోడీ ద్వయంను కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు. అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. అలాగే మురళీమనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ లాంటి వారు దూరంగా ఉన్నారు. సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి వారు గతించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేయడంతో వెంకయ్య నాయుడు ఇక పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన లేకుండా అయ్యారు. ఇక మిగిలిందల్లా..రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే. ఇప్పటికే శత్రుఘ్ను సిన్హా, యశ్వంత్ సిన్హాలు బయటకు పోయారు. అరుణ్ శౌరి లాంటి వారు అడ్రస్ లేదు. మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కూడా కేంద్ర పార్టీలో ప్రమేయం లేకుండా పోయింది. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం కావడం ఖాయమని గుర్తించాలి. ఇప్పటికే పార్టీలో వీరికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్తీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. దేవేంద్ర ఫడ్నవీస్‌కు స్థానం కల్పించడం మహారాష్ట్ర ప్రాధాన్యత తెలియచెబుతోంది. రాష్ట్రస్థాయిని దాటి వేగంగా జాతీయ స్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని ఈ మార్పు చేర్పులతో స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టు కుంటూనే పార్టీలో తమ పట్టును మోడీ, అమిత్ షాలు నిలుపుకున్నారు. కర్ణాటక నుంచి యడియూరప్పను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. అలాగే, మధ్యప్రదేశ్ చౌహాన్‌ను తప్పించే క్రమంలో కేంద్రమంత్రి మంత్రి మండలిలోకి తీసుకున్నారు. పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. యూపిలో యోగి ఆదిత్యనాథ్ విజయంతో, రేపు మోదీ వారసడుఉ అంటూ ప్రచారం సాగింది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడమంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. ప్రతీ ఎన్నికనూ ఓ మహాయుద్ధంగా భావించే మోడీ ద్వయం ఇప్పుడు బిజెపి అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో ఎవరిని తెరపైకి తెస్తారన్నది చూడాలి.

# ఓటరుతో ఆధార్ నమోదు చేయాలి

## - బోగస్ ఓట్ల ఏరివేత పక్కాగా సాగాలి

**న్యూఢిల్లీ,ఆగస్ట్25నీలగిరి వార్త**

ఓటర్‌ను ఆధార్‌తో నమోదు చేయించే ప్రక్రియ జరక్కపోవడం, దానిని తప్పనిసరి చేయక పోవడంతో ఓటర్ల జాబితా ఎప్పుడూ గందరగోళానికి, విమర్శలకు గురవుతోంది. బీహార్ వ్యవహారంలో ఇది విమర్శలకు దారితీసింది. ఓట్ల నమోదు, తొలగింపు ప్రక్రియ అభిసు పాలయ్యింది. చివరకు సుప్రీం జోక్యం చేసుకునే పరిస్తితి వచ్చింది. విపక్షాలు ఆందోళనతో పార్లమెంట్‌ను స్తంభించ చేశాయి. ఈ క్రమంలో పక్కా ఓటరు నమోదు ప్రక్రియ అన్నది సవాల్‌గా తీసుకోవాలి. గతంలో ప్రతి ఒక్కరి ఫోన్‌లకు ఆధార్ నమోదు కోసం మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఓటరు కార్డుతో ఆధార్ నమోదు ద్వారా బోగస్ ఓట్లను అరికట్టాలని అధికారులు నిర్ణయించారు. ఒక వ్యక్తి ఒకే ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఆధార్ నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించినా అది ముందుకు సాగలేదు. ఓటరు జాబితాను పక్కాగా రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపినా, బీహారల్‌లో విమర్శల పాలయ్యింది. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్ ద్వారా డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తించి జాబితాను రూపొందించవచ్చు. జాబితా సిద్ధం కాగానే జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి వాటిని తొలగించేయాలి. ఇలా ప్రతి జిల్లాలో చర్యలు చేపట్టడం ముఖ్యం. దేశం యావత్తూ ఓట్ల నమోదు,ఆధార్ అనుసంధాన ప్రక్రియ కొనసాగితే పంచాయితీ ఉండదు. చాలామంది నివాసాలు మారడంతో రెండు, అంతకుమించి చోట్ల ఓటుహక్కు ఉంటోంది. కొంతమంది పిల్లల చదువు, ఉద్యోగరిత్యా పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. సొంత గ్రామాల్లో ఓటు హక్కుతో పాటు నివాసం ఉంటున్నచోట సైతం వీరు ఓటు హక్కు వినియోగంచు కుంటున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపాల్టీ ఎన్నికల్లో సైతం ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఇలాంటి వాటిని నివారించడానికి ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టాలి. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్‌తో ఇటువంటి వాటికి చెక్ పెట్టే అవశం ఉంది. రెండు చోట్ల ఒకే ముఖ కవలికలు ఉంటే కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో అధికారులు వీరిని గుర్తించవచ్చున్నారు. ఇలా రెండుచోట్ల ఓటుహక్కు ఉన్న వారందరినీ గ్రామాలు, వార్డుల వారీగా గుర్తించవచ్చు. ఇలా రెండేసి ఓటరు జాబితాలో ఉన్న వారిని ఒక చోట ఓటు హక్కు తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలి. అలాగే ఇతరరాష్ట్రాల్లోక్రూడా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు పక్కాగా చర్యలు తీసుకోవాలి. ఓటరుకార్డు ఉన్న వారు ఫారం-6లో పూర్తి వివరాలు నింపి సంబంధిత బీఎల్‌వోలకు అందజేస్తే వాటిని క్రోడీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నమోదు చేసిన వెంటనే ఓటరు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. వీటితో పాటు డబుల్ ఓటరు కార్డులున్న వారికి ఇప్పటికే సమాచారం అందించి తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తారు.

# భారత్ అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

## - భారత్‌తో గిల్లి కజ్జాలు కోరుకుంటున్న ట్రంప్

**న్యూఢిల్లీ,ఆగస్ట్25నీలగిరి వార్త**

భారత్‌తో గిల్లి కజ్జాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరుకుంటున్నారు. సుంకాల పెంపు, వీసాలపై కఠిన నిబంధలను ఇలా ఒక్కో చర్య ట్రంప్ భారత వ్యతిరేకతను చాటాయి. తాజాగా మరో దుందుడుకు చర్యకు పూనుకున్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్-అమెరికా సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్ అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్య ఆసియాలో పర్యవేక్షకుడిగా నియమించడం దౌత్యవర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. 38 ఏళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీతమైన నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు.

2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత-పాక్-అఫ్గానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తానికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్-అఫ్గానిస్థాన్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు- వికీలీక్స్‌లో బహిర్గతమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు. శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పరపతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ నాసా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనెట్‌కు పంపే సమయంలో మస్క్-ట్రంప్ మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఇస్సాక్‌మన్ డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చినట్లు- గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా మస్క్ చివరి రోజున.. నాసా చీఫ్ పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక సెనెట్‌లో ఆమోదముద్ర పడితే గోర్ భారత్‌కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమీ కాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీకి సెనెట్ ఆమోద ముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆయన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు. గోర్‌నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే తొలిసారి అన్నారు. పాకిస్థాన్ సహా పొరుగుదేశాలతో భారత్‌కు ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు. అయితే.. ఈ చర్య భారత్, పాకిస్థాన్‌ను ఒకేగాటన కట్టినట్లవుతుందని.. ఇలాంటి అమెరికా వైఖరిని న్యూదిల్లీ గతంలో తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. అంతేకాదు.. ఇక భారత్-అమెరికా సంబంధాల్లో ఇండో-పసిఫిక్ ప్రాధాన్యం కనుమరుగవుతుందని చెప్పారు. మరో మాజీ దౌత్యవేత్త నిరుపమారావ్ కూడా ట్రంప్ ఉద్దేశాలను ప్రశ్నించారు. ఈ నియామకం భారత్-అమెరికా సంబంధాలను దెబ్బతీస్తుందన్నారు. గోర్ దౌత్యవేత్త కాకపోవడం, భారత్, దక్షిణాసియాలో అతడికి అనుభవం లేకపోవడం ఇబ్బందికరమన్నారు. కేవలం వీరవిధేయతే ఏకైక అర్హతన్నారు. అధ్యక్షుడి అజెండాను ముందుకుతీసుకెళ్లడానికే అతడిని నియమించారన్నారు. అది భారత్‌తో సంబంధాలను బలోపేతం చేస్తుందని చెప్పలేమన్నారు. అమెరికా అనుసరించే పాక్-అఫ్గాన్ పాలసీతో భారత్‌ను కూడా కలపడం ఇబ్బందికరమే అని తెలిపారు. వ్యక్తిగతంగా తనకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిని భారత్‌లో నియమించి ట్రంప్ నుంచి మోదీ ప్రభుత్వానికి బలమైన సంకేతాలు వెళ్లాయని అనుకునేలా చేసతున్నారు. అధ్యక్షుడి నుంచి వచ్చే అభ్యంతరాలు, ఇతర సందేశాలపై భారత్ కూడా తీవ్రంగా పరిగణించి.. చర్చలు జరపాల్సిన అవసరం ఉంటుంది.

# జూబ్లీహిల్స్‌లో మరో ఆక్రమణ తొలగింపు

## ప్రభుత్వ భూమికి కబ్జా చెర నుంచి విముక్తి 2వేల గజాల భూమి విలువ వందకోట్లు: హైడ్రా

**హైదరాబాద్,ఆగస్ట్25నీలగిరి వార్త**

హైడ్రా మరో ఆక్రమణను తొలగించింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు చేరువలోని ప్రధాన రహదారికి ఆనుకుని, ఆక్రమణలకు గురైన 2,000 చ.గ.ల భూమిని కాపాడినట్టు- హైడ్రా అధికారులు వెల్లడించారు. మార్కెట్‌లో ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లుగా ఉంటుందని హైడ్రా పేర్కొన్నది. గత రెండు దశాబ్దాలుగా అక్రమార్కుల చేతిలో కబ్జా అయిన భూమికి హైడ్రా సోమవారం విముక్తి కల్పించింది. జూబ్లీహిల్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఈ భూమి లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిందని హైడ్రా తెలిపింది. పిల్లా సత్యనారాయణ వ్యక్తి ఆ భూమిని ఆక్రమించి, ఫేక్ ఇంటి నెంబర్ క్రియేట్‌చేసి అందులో నర్సరీ నడుతున్నాడనీ, ఆయనపై జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదైనట్టు- హైడ్రా అధికారులు వివరించారు. ఆ భూమిని జీహెచ్ఎంసి పలుమార్లు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసింది. ఆక్రమణకు పాల్పడిన సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టును కూడా తెచ్చుకున్నాడు. స్టేటస్‌కో ఉంటుండగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. నర్సరీ నడపరాదు. కానీ, అక్కడ అనుమతిలేని పెద్దుల నిర్మాణాలు, నర్సరీ వ్యాపారాన్ని నిర్వహించారు.జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ- ఈ అవకతవకలపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంగా నిర్ధారించారు. నర్సరీ నడుపుతున్న సత్యనారాయణకు హైడ్రా నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులపై తిరిగి హైకోర్టును ఆశ్రయించిన సత్యనారాయణకు అక్కడ చుక్కెదురైంది. గతంలో ఉన్న స్టేటస్‌కోను కూడా కొట్టేసి.. హైడ్రా తీసుకోబోయే చర్యలకు హైకోర్టు అనుమతినిచ్చిందని హైడ్రా అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాలతో సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లో కూల్చివేతలను హైడ్రా చేపట్టింది. నర్సరీలో మొక్కలను తరలించుకునేందుకు అవకాశం ఇచ్చి అక్కడ పెద్దలతో పాటు- ఆక్రమణలను తొలగించింది. 2.000 చ.గ.ల స్థలంలో హైడ్రా కాపాడినట్టు- పేర్కొంటూ బోర్డులను హైడ్రా ఏర్పాటు- చేసింది. జూబ్లీహిల్స్ కోఆపరేటవి హౌసింగ్ సొసైటీ- అధ్యక్షుడు రవీంద్రనాథ్‌తో పాటు- పాలక మండలి సభ్యులు సంతోషం వ్యక్తంచేశారు. సుదీర్ఘంగా తాము చేస్తున్న న్యాయ పోరాటం ఫలించిందని వారు పేర్కొన్నారు. రూ. 100 కోట్ల విలువచేసే భూమిని కబ్జాదారుల నుండి విడిపించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు- జీహెచ్ఎంసి అధికారులకు సొసైటీ- ప్రతినిధులు, పాలకమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## లెక్క చెప్పాల్సిందే - డిసిఓ వెంకట్ రెడ్డి

**మేడ్చల్ నీలగిరి వార్త 25 ఆగస్టు**



మేడ్చల్ నియోజకవర్గం, అహ్మద్గూడా రెండు పడకల డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల నుండి సొసైటీ రిజిస్ట్రేషన్, ఎలక్షన్ల ఖర్చుల నిమిత్తం 300 రూపాయలు ప్రతి లబ్ధిదారుడి నుండి తీసుకోవడం జరుగుతుందని సోమవారం డిసిఓ వెంకట్ రెడ్డి తెలిపారు. రెండు పడకల లబ్ధిదారులు మోసపోకుండా, లబ్ధిదారుల నుండి ప్రతి నెల మెయింటెనెన్స్ రూపంలో వసూలు చేస్తున్న డబ్బులు పక్కదారి పట్టకుండా ఉండడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సదరు రిజిస్ట్రేషన్లు చేస్తున్నామని తెలిపారు. 300 రూపాయలలో 110 రూపాయలు బ్యాంకు ఖాతా నిమిత్తం , మిగతా డబ్బులు ఎలక్షన్ల సమయంలో అధికారులు, పోలీస్ సిబ్బంది ఇతర ఖర్చులకు ఈ డబ్బులు వాడుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.
సెప్టెంబర్ నెలలో రెండు పడకల లబ్ధిదారులకు ఎలక్షన్లో నిర్వహించి సొసైటీని ఏర్పాటు చేస్తామని, సొసైటీ ఏర్పడ్డాక ప్రతినెల లబ్ధిదారుల నుండి వసూలు చేస్తున్న మెయింటెనెన్స్ డబ్బుల లెక్కలు ప్రతినెల కలెక్టర్ కార్యాలయానికి వచ్చి సంబంధించిన కోఆపరేటివ్ సభ్యులు వివరాలు తెలిపాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. గతంలో ఇప్పటివరకు లబ్ధిదారుల నుండి వసూలు చేసిన మెయింటెనెన్స్ డబ్బుల వివరాలు లెక్కలు ఎలా తేలుస్తారని విలేకరులు అడిగిన సమాధానానికి డిసిఓ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారుల ప్రతి పైసా లెక్కలను సంబంధించిన కమిటీ సభ్యుల నుండి వివరాలు తీసుకుంటామని, లెక్కల్లో ఏమైనా తప్పిదాలు జరిగితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**హయత్ నగర్ నీలగిరి వార్త**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రంగనాయకుల గుట్ట సుధీర్ కుమార్ కాలనీ లో గురువారం ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకై అగ్నిప్రమాదం జరిగిన విషయం విదితమే, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగోని రవీందర్ గౌడ్ ఆ కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్ళి పరామర్శించారు. తక్షణమే కుటుంబానికి 5000 రూపాయల నగదు సహాయం అందజేశారు. గ్యాస్ కంపెనీ ద్వారా ఇన్సూరెన్స్ వచ్చే విధంగా సంబంధిత అధికారులతో రవీందర్ గౌడ్ చర్చించారు. కార్యక్రమంలో రంగనాయకుల గుట్ట కాలనీ వాసులు ప్రకాష్ ,కళ్యాణ్,గణపతి ముచ్చంతల మొగులయ్య, తొండ శివ, తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్లు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

- పెండింగ్ లో ఉన్న ఏ నెల కమిషన్ అదే నెలలో వేయకపోవడంతో రేషన్ డీలర్లకు పలు ఇబ్బందులు

- రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు సహదేవుడు

**నీలగిరి వార్త ఆగస్టు 25 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్ది గారి రంజిత్ కుమార్**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో సోమవారం తాసిల్దారు కార్యాలయంలో ఎంఆర్ఓ మురళి గౌడ్ కు పెబ్బేరు మండల రేషన్ డీలర్లు వారి సమస్యల పైన వినతిపత్రం అందజేశారు.ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ రాకపోవడం,అనేక ఇబ్బందులు గురి అవుతున్నాం. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో 17,200 మంది రేషన్ డీలర్లు ఉన్నారు,ప్రభుత్వం పూర్వంలో ఉన్న దానికి అనుగుణంగా 2025 ఏప్రిల్,మే నెలల వారిగా బియ్యం పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం మూడు నెల్లలా బియ్యము ఒకేసారి ఇస్తూ ఏడు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పనిచేశాము.పెండింగ్ లో ఉన్న కమిషన్,ఏ నెల కమిషన్ అదే నెలలో వేయకపోవడంతో రేషన్ డీలర్లు పలు ఇబ్బందులకు గురి అవుతూ అప్పుల పాలయ్యామని తెలియజేశారు.పాత పద్ధతిలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మా ఖాతాలో జమ చేయాలని కోరుతున్నాము అని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సహదేవుడు, ఉపాధ్యక్షుడు ఎల్ల స్వామి,బాలరాజ్ గౌడ్,హర్షవర్ధన్ రెడ్డి,ఎం. ఆంజనేయులు,పాల్గొన్నారు.



## మోడీ డిగ్రీ వివాదంపై హైకోర్టు విచారణ

- వివరాలు తెలపాల్సిన అసవరం లేదని వెల్లడి

**న్యూఢిల్లీ,ఆగస్ట్25 నీలగిరి వార్త**

ప్రధాని నరేంద్ర మోదీ డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ దిల్లీ విశ్వవిద్యాలయానికి కేంద్ర సమాచార కమిషన్ గతంలో జారీ చేసిన ఆదేశాలను దిల్లీ హైకోర్టు పక్కనపెట్టింది. ఈ మేరకు ఫిబ్రవరి 27న రిజర్వ్ చేసిన తీర్పును జస్టిస్ సచిన్ దత్తా సోమవారం వెలువరించారు. నీరజ్ అనే వ్యక్తి ప్రధాని మోదీ డిగ్రీ వివరాల కోసం సమాచార హక్కు చట్టం కింద సీఐసీకి దరఖాస్తు పెట్టారు. ప్రధాని 1978లో బీఏ పూర్తి చేశారు. దీంతో ఆ ఏడాది బీఏ పరీక్షలో ఉత్తీర్ణులైనవారి రికార్డుల తనిఖీకి 2016 డిసెంబరులో ప్రధాన సమాచార కమిషనర్ అనుమతించారు. దీన్ని డీయూ సవాలు చేయగా.. 2017 జనవరిలో దిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది. తెలుసుకునే హక్కు కన్నా వ్యక్తిగత గోప్యతా పరిరక్షణ హక్కు మిన్న కాబట్టి.. సీఐసీ ఉత్తర్వును కొట్టివేయాలని దిల్లీ విశ్వవిద్యాలయం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ప్రధాని మోదీ డిగ్రీ వివరాలను కోర్టుకు అందించడానికి యూనివర్సిటీ- సిద్ధంగానే ఉన్నా.. ఆర్టీఐ కింద ఈ వివరాలను అపరిచితులతో పంచుకునేందుకు సుముఖంగా లేదని తెలిపారు.

## రెండు పడక గదులను తనిఖీ లబ్ధిదారులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ జిల్లా నీళ్లగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 23**

రెండు పడక గదుల నివాస ప్రాంతంలో అన్ని మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి ఆదేశించారు. శామీర్‌పేట మండలంలోని మురహరపల్లి గ్రామంలోని రెండు పడకల గదుల(అపార్ట్మెంట్) సముదాయాలను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. 2 BHK లో సరిపడ నీటి వసతి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఫారెస్టు అనుమతులలో కొంత జాప్యం జరుగుతున్నందున , పరిపాలన అనుమతులకై ఉన్నత అధికారులతో సంప్రదించి , సత్వరమే పరిష్కరించాలని అటవీ, మీషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో ముచ్చటిస్తూ వారి యొక్క సమస్యలు ఎమైనా ఉన్నాయా అని అడుగా, ప్రహారిగోడ నిర్మించాలని కలెక్టర్కు విన్నవించగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ ప్రహారి గోడ నిర్మాణాకి అయ్యే కావల్సిన నివేదికలు వెంటనే సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరెంట్ తో పాటు ఇంకా ఏమైనా మిగిలిఉంటే అట్టి పనులు త్వరతగతిన పూర్తి చేయాలని అలాగే అన్ని మౌళిక సదుపాయాలు



కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం రాంపల్లి సమీపంలో నిర్మించిన రెండు పడక గదులను సందర్శించి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రమణమూర్తి, శామీర్‌పేట తహాశీల్లార్ యాదగిరి రెడ్డి, అటవీ శాఖ, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, మిషన్ భగీరథ శాఖ అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల కోసం రాజీలేని పోరాటం చేస్తాం

- బీసీ ఇంట్లెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ టి చిరంజీవులు

**ఎల్బీనగర్ నీలగిరి వార్త**

మహనీయుల స్ఫూర్తితో 42% బీసీ రిజర్వేషన్ల కొరకు పోరాటం చేయాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ టి చిరంజీవులు పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఎల్బీనగర్ మన్సూరాబాద్ లోని స్వకులశాలి భవన్లో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రంగారెడ్డి జిల్లా సదస్సు బీసీ మహనీయుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు.. గతంలో మహాత్మా పూలే, సావిత్రిబాయి పూలే, బిపి మండల్, శివశంకర్ లాంటివారు చేసిన పోరాటాల వల్ల బీసీలకు కొంత రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 375 సంవత్సరాల క్రితమే పోరాడి రాజ్యస్థాపన పరిపాలన చేసిన సర్దార్ పాపన్న ఆలోచన గొప్పదని ఆయన కొనియాడారు. వి.పి.సింగ్ మండల్ కమిషన్ అమలు చేయడం వల్ల బీసీలకు రిజర్వేషన్లు దక్కాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ఇప్పటికే బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం పోరాటాలు చేస్తుందని చెప్పారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఏ రంగం చూసిన అగ్రకులాలే కబ్జా చేసే వారు రాజ్యాధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని శతకోటీశ్వరులుగా ఎదగారని ఆయన వివరించారు. రాజ్యాధికారం సాధిస్తే తప్ప ఆత్మగౌరవం, అభివృద్ధి జరుగుతుందని ఆయన సందర్భంగా సూచించారు. అగ్రకులాల జనాభాకు మించి అన్ని అనుభవిస్తున్నారని, అదే సమయంలో బీసీలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా చిరంజీవిలు కు అసెంబ్లీ నమోనాను బహూకరించారు, కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమం కు సంచార జాతుల సంఘం అధ్యక్షులు ఇంటలెక్చువల్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు ఒంటెద్దు నరేందర్



అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫోరం అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు చామకూర రాజు, కేవీ గౌడ్, కర్నాటి మనోహర్ నేత, నక్క మహేష్ యాదవ్ ,చెన్నా శ్రీకాంత్, బొల్లం ఆంజనేయులు, కర్నాటి మనోహర్ నేత, మవిండ్ల లింగేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్, కడారి రమేష్ యాదవ్, పాలకూరి అశోక్ గౌడ్, దాసోజు లలిత అవ్వరు వేణు, గౌడ్ కొండల్ గౌడ్, బైరు శేఖర్, ఘోర శ్యాంసుందర్ గౌడ్ దుర్గయ్య గౌడ్, ఐలి వెంకన్న గౌడ్, గోరా శ్యాంసుందర్, నకరేకంటి శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు ఆర్టిసి డిపోను సందర్శించిన ఈడి ఖుష్రు షా ఖాన్

**తాండూరు :**

తాండూరు ఆర్టిసి డిపోను సోమవారం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈ డి ఖుస్రు షా ఖాన్ సందర్శించారు. డిపో లో కలియ తిరిగి పరిశీలించారు. డిపోలో ఏఏ ప్రాంతాలకు బస్సు సౌకర్యం ఉందని, ఎక్కువగా రెవెన్యూ వచ్చే ప్రాంతాలను అడిగి తెలుసుకున్నారు. తీర్థయాత్రలు , ఇతర కార్యక్రమాలకు ప్రయాణికుల కోరికలకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను నడిపించాలని వివరించారు. ప్రయాణికుల కు ఇబ్బందులు కలవకుండా సమయానికి బస్సులు నడిపించాలన్నారు. ఆదాయ మార్గం పెంచేందుకు కృషి చేయాలన్నారు. డిపోలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సురేష్ కుమార్, డిపో సిబ్బంది ఉన్నారు.




## మహిళలు మరియు చిన్నారులకు భరోసా కేంద్రం అండగా నిలుస్తోంది

- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో బాధిత మహిళలు మరియు చిన్నారులకు న్యాయం, భద్రత, మనోధైర్యం కల్పించే లక్ష్యంతో భరోసా కేంద్రం విశ్వసనీయంగా సేవలందిస్తోంది.
ఈ క్రమంలో సోమవారం, జిల్లా పరిధిలో ఫోక్సో కేసులలో బాధితులైన ఇద్దరికీ ఆర్థిక సహాయ చెక్కులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "ఈ ఆర్థిక సాయం ద్వారా బాధితులు పునరావాసం ప్రారంభించగలరని ఆశిస్తున్నాం. ప్రతి మహిళా మరియు బాలిక గౌరవంగా, స్వతంత్రంగా జీవించాలన్నదే భరోసా కేంద్రం యొక్క అభిలాష" అని అన్నారు.అలాగే, ఈ ఆర్థిక సహాయం విద్యా అవసరాలు, వైద్య చికిత్సలు వంటి ముఖ్యమైన అవసరాల కోసం వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కె. నర్సింహా రెడ్డి, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ కవిత మరియు ఇతర భరోసా సిబ్బంది పాల్గొన్నారు.




## సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప సంఘ సంస్కర్త సురవరం ప్రతాప రెడ్డి

- తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి సర్కార్ లో సురవరం ప్రతాపరెడ్డికి దక్కిన గొప్ప గౌరవం - వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**నీలగిరి వార్త ఆగస్టు 25 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్ది గారి రంజిత్ కుమార్**




సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న అణిచివేతలను ఎదిరించిన సాహసి రాజకీయ సాంఘిక సాంస్కృతిక పరంగా స్వేచ్ఛారహిత,చైతన్య రహితంగా ఉన్న సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప సంఘసంస్కర్త సురవరం ప్రతాప రెడ్డి అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సంఘ సంస్కర్తగా, కవిగా, చిత్రకారుడుగా, రచయితగా, వ్యాసకర్తగా,పత్రికా సంపాదకుడిగా, పరిశోధకుడిగా,ఇలా తాను చేపట్టిన ప్రతి రంగంలోనూ తెలంగాణ ప్రజల బాధలను కళ్ళకు కట్టినట్లు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ నిజాం పాలకుల దాష్టికాలపై ముప్పట దాడి చేసిన గొప్ప ప్రజ్ఞశీలి సురవరం ప్రతాపరెడ్డి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇలాంటి మహోన్నతమైన వ్యక్తికి నేటి తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ హయాంలో గొప్ప గౌరవం దక్కిందనీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి అని నామకరణం చేయడం ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే తెలిపారు.

## కూచిపూడి నృత్యంతో అలరించిన చిన్నారి షర్మిల భార్గవి

ఫ్రెషర్స్ డే సందర్భంగా తన ప్రతిభా పాఠవాలుప్రదర్శించింది. తల్లి హర్షం

**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త**

నారాయణ కాలేజీ యాజమాన్యం ప్రెషర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారి షర్మిల భార్గవి కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి అందరిని అలరించిందని నారాయణ కాలేజీ యాజమాన్యం తెలియజేశారు ఫ్రెషర్స్ డే సందర్భంగా వచ్చిన వాళ్ళందరూ తమ బిడ్డ నృత్య ప్రదర్శనను చూసి పాపను హర్షించడం తనకు ఎంతగానో సంతోషం కలిగిందని అన్నారు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటూ స్టడీస్ లో కూడా తన కూతురు రాణించడం తమకు ఆనందాన్ని ఇస్తుందని షర్మిల తల్లి శ్రీమతి నాగలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు.



# రైతులకు తక్షణమే యూరియా అందించాలి

## - పంటల దిగుబడులను కాపాడాలి

## - సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

**మిర్యాలగూడ/ నీలగిరి వార్త/ ఆగస్టు 25**




రైతులకు తక్షణమే యూరియా అందించి లిపంట పొలాలను కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా సోమవారం స్థానిక ఏ ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్రం కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందించిందన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, పంటలు సాగు చేసుకొని రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారన్నారు. నెల రోజులుగా సొసైటీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న యూరియా దొరకటం లేదన్నారు. ఇప్పటికే పంట ఏపుగా పెరుగుతుందని ఇలాంటి సమయంలో యూరియా చల్లక పోతే పంట నష్ట పోయే అవకాశం ఉన్నదని దాని ఫలితంగా పంట దిగుబడి తగ్గుతున్నదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు దఫాలుగా యూరియా చల్లాల్సిండిగా యూరియా కొరత కారణంగా ఒకసారి కూడా చల్లలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే సమస్య తీవ్రంగా ఉందని, రాష్ట్రానికి కేటాయించిన యూరియాను తెప్పించడంలో బిజెపి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న యూరియా కొరత తీరలేదని విమర్శించారు. సకాలంలో రైతులకు యూరియా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం యూరియా పంపిన విషయంలో సాకులు చెప్పి తప్పించుకుంటుందని, ఇలాంటి విషయాల్లో కూడా మత రాజకీయం చేస్తుందని ధ్వజమెత్తారు. రైతులుగా అవసరమైన యూరియాను అందించేందుకు కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి అవసరమైన ఏరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. వచ్చిన యూరియా రైతులకు ఇబ్బందులు పెట్టకుండా అందించాలని సూచించారు. యూరియా కొరత నివారించకపోతే భవిష్యత్తులో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, పట్టణ వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఊర్మిళ, అరుణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, గోవర్ధనా, కందుకూరి రమేష్, చౌగాని వెంకన్న, కృష్ణయ్య ఏసు, పులమ్మ, రాజ్యం, కరీం, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రేషన్ డీలర్లకు ఐదు నెలల కమిషన్ వెంటనే ఇవ్వాలి

## - రేషన్ డీలర్లకు ఐదునెలల కమిషన్ విడుదల చేయని ప్రభుత్వం

## - అప్పుల బాధతో కుటుంబం గడవక అయోమయంలో రేషన్ డీలర్లు

## - కమిషన్ కోసం ఎదురుచూపులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్

**మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు 26**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో రేషన్ డీలర్లకు 5 నెలల కమిషన్ వెంటనే ఇవ్వాలని మద్దిరాల మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు తాళ్ల పెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ ఆఏషా పర్వీన కు మండల రేషన్ డీలర్లు మెమోరాండం ఇవ్వడం జరిగినది అనంతరం అధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు 5 నెలల కమిషన్ రానందున రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో 17,200 రేషన్ డీలర్లు ఉన్నారు ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా 2025 ఏప్రిల్ వరకు నెలల వారీగా బియ్యం పంపిణీ చేయడం జరిగినది ఆ తరువాత 2025 జూన్ జూలై మరియు ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7 నుండి రాత్రి 10 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేసినాము ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయలేదు ఏ నెలకు ఆ నెలలో డీలర్ల ఖాతాలో జమ చేయని కారణంగా రేషన్ డీలర్లు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కుటుంబాన్ని పోషించుకోవడం కష్టమై అప్పుల పాలైనారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల కమిషన్ ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని కోరుచున్నారు ఈ కార్యక్రమంలో దుగ్యాల వెంకటేశ్వరరావు గూడ వెంకట్ రెడ్డి మీసాల పరశురాములు రాజేశ్వరరావు పద్మయ్య వినయ్ రెడ్డి మాదారపు చంద్రశేఖర్ బాణాల ఇందిర వెలుగు విద్య తదితరులు పాల్గొన్నారు



# జాగటి ముత్తయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన దేవరకొండ - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిశర్ల పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకులు జాగటి ముత్తయ్య గారు మరణించిన విషయం తెలుసుకొని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో గల స్వగృహంలో జాగటి ముత్తయ్య గారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, ఎకుల సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ సంఘ్ ఎడ్యుకేషన్ సెమినార్

## ఈనెల 26 న దేవరకొండలో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ సంఘ్ సర్వసభ్య సమావేశం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో మంగళవారం స్థానిక విష్ణు ఫంక్షన్ హాల్లో భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ సంఘ్ భారతీయ మజ్దూర్ సంఘ అనుబంధం ఎడ్యుకేషన్ సెమినార్ సర్వసభ్య సమావేశం ఈనెల 26 మంగళవారం ఉదయం స్థానిక విష్ణు ఫంక్షన్ హాల్ లో నిర్వహించినట్లు బ్రియాజ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ కేఎల్ శ్యాంసుందర్, విశిష్ట అతిథి బిఎం ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్, గౌరవ అతిథులు దేవరకొండ ఎస్ బి ఎం ఎస్. రాము చౌహన్, బి ఎం ఎస్ ఓ ఆర్ . శివ కృష్ణ, హాజరుకానున్నారని వారు తెలిపారు. ఈ ఎడ్యుకేషన్ సెమినార్ కార్యక్రమంలో ఏజెంట్లు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ,బి ఎం ఎస్ మాల్ ,దేవరకొండ .

# రహదారుల వెంబడి విపరీతంగా పెరిగిన చెట్ల తొలగింపు

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి ఆదేశాను సారం చెట్లు తొలగింపు పనిని పూర్తి చేసిన మాజీ ఎంపిపి దూదీపాల రేఖా శ్రీధర్ రెడ్డి. కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నమనేని పల్లిలోని రామావత్ తండా నుండి జెటావత్ తండా సుమారు అర కిలో మీటర్ మరియు చెన్నంనేని పల్లి నుండి జెటావత్ తండా వరకు సుమారు రెండు కిలోమీటర్ల వరకు రహదారుల వెంబడి రాక పోకలకు ఇబ్బందిగా మారాయి. చెట్లు విపరీతంగా పెరిగి రైతులకు, మూగ జీవాలు, వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు మైనంపాటి అశ్విన్ రెడ్డి గారు మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి గారి దృష్టి కి తీసుకు వెళ్లగా వారు వెంటనే స్పందించి దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి ఆదేశాను సారం స్వంత ఖర్చులతో జేసీబీ సహాయంతో చెట్లు పీకించి చదును చేయించారు. అందుకు తండా వాసులు సమస్యను త్వరిత గతిన పూర్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# తక్కెలపాడు లో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

## కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో శేషగిరి శర్మ, సిడిపిఓ రేఖల మమత

**నీలగిరి వార్త/ ఆగస్టు 25/ మిర్యాలగూడ**



మిర్యాలగూడ మండలం తక్కలపాడు గ్రామంలో అంగన్వాడి-1 భవనముకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు బిఎల్ఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు మొదటి అక్షరం నేర్పించే పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలని, ప్రతి గ్రామంలో అంగన్వాడి కేంద్ర నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, ఐసిడిఎస్ సిడిపిఓ రేఖల మమత, పంచాయతీరాజ్ డి ఈ, గ్రామ కాంగ్రెస్ నాయకులు అంగన్వాడి సూపర్వైజర్, తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ ప్రియ శిష్యుడుగా బజాజ్

**నీలగిరి వార్త, సూర్యాపేట**

మహాత్మా గాంధీ ప్రియ శిష్యుడుగా బజాజ్ దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నాడని ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్డులో నూతన బిల్డింగులో బజాజ్ సర్వీస్ సెంటర్ సోమవారం నిర్వాహకులు మార్చడంతో వారు ప్రారంభించి మాట్లాడారు. ఆనాడు మేరా భారత్ మేరా బజాజ్ అనే నినాదంతో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు తెలిపారు. 90 సంవత్సరాల క్రితమే బజాజ్ షోరూం నెలకొల్పారని,70 దేశాలకు పైగా విస్తరించి,ప్రపంచంలోనే నెంబర్ వన్ కంపెనీ గా పేరు పొందిందని తెలిపారు. కంపెనీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన యువకులు మెకానికులు గా పనిచేస్తున్నారని, బజాజ్ వాహనాలకు ఏ పెద్ద సమస్య వచ్చినా ఈ షో రూమ్ లో పరిష్కారం ఉంటుందని తెలిపారు. మంచి సర్వీసు ఇచ్చి కస్టమర్ల మన్ననలను పొందాలనీ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చకీలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, నాగుల వాసు, మాజీ కౌన్సిలర్లు వేములకొండ పద్మ, పోలగాని బాలు గౌడ్, బజాజ్ సర్కిల్ హెడ్ రాజేష్ కుమార్, బజాజ్ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ మోహన్, వినీల రెడ్డి, ఏఎస్ఎం వెంకట బాలాజీ, ఏజీఎం రాజేష్, సర్వీస్ మేనేజర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా బీపీ మండల్ జయంతి

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఆగస్టు 25**


బీసీల ఆరాధ్య దైవం బీసీ రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ జయంతిని మిర్యాలగూడలో బీసీ సంఘం మహాత్మ జ్యోతిబాపూలే భవనంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు కే సురేష్ యాదవ్, చేగొండి మురళి యాదవ్, టీ వై జె ఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షుడు పుట్టల మధు తదితరులు పాల్గొన్నారు



# యూరియా అందించడంలో ప్రభుత్వాలు ఫెయిల్ సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి ,ఆగస్టు 25:**

రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫెయిల్ అయ్యాయని సిపిఎం పార్టీ, రైతు సంఘంనాయకులు బండ శ్రీశైలం విమర్శించారు. సోమవారం గట్టుప్పల్ మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం వద్ద సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఎరువుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర బిజెపి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్న రాష్ట్ర రైతాంగానికి ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్రానికి9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా, ఇప్పటివరకు5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేంద్రం ఇచ్చిందని దీంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతులను ఇబ్బందులు పెట్టడం ఏంటని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రానికి రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు చాపల మారయ్య, పార్టీ కార్యదర్శికర్నాటి సుధాకర్, సింగిల్ విండో డైరెక్టర్అచ్చిన శ్రీనివాస్, నరసింహ, వెంకటేశం, రబ్బాని రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.




# పోతుగంటి వీరాచారికి అంతర్జాతీయ తెలుగుతేజం

## - తెలుగు భాషా సేవ పురస్కారానికి ఎంపిక

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**






సూర్యాపేట పట్టణానికి చెందిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త, శ్రీ శ్రీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు కవి రత్న డా. పోతుగంటి వీరాచారికి అంతర్జాతీయ తెలుగు తేజం- తెలుగు భాషా సేవ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. పోతుగంటి వీరాచారి తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సాహిత్యం తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరాయంగా సాహిత్య, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలలో, సాహిత్యరంగంలో విశేష కృషిగాను శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 31 ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ లోని పల్నాడు జిల్లా నరసరావుపేటలో భువనచంద్ర టౌన్ హాల్ వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి గారి జయంతిని పురస్కరించుకొని జరిగే వేడుకలో ప్రముఖుల సమక్షంలో అవార్డును అందుకోనున్నారు.ఈ సందర్భంగా సాహితీవేత్త పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, అంతర్జాతీయ కార్యదర్శి పార్థసారధి, జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి భూషణం మరియు పల్నాడు జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. వీరాచారికి సాహితి మిత్రులు, అభినందనలు తెలియజేశారు.

# ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యురాలు గా వేనేపల్లి శృతి ఎంపిక

**నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం, సూర్యాపేట జిల్లా**

ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కోదాడ ప్రాంతంలో నివసిస్తున్న వేనేపల్లి శ్రీనివాసరావు కుమార్తె వేనేపల్లి శృతి ఎంపికయ్యారు, అహ్మదాబాద్ లో జరిగిన జాతీయ సమ్మేళనం లో జరిగిన ఎన్నికల్లో వేనేపల్లి శృతి జాతీయ కార్యవర్గ సభ్యురాలు గా ఎన్ని కైనట్లు ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు సహదేవ్ యాదవ్ ప్రకటించారు , వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కు విశేషంగా సేవలు అందించిన వేనేపల్లి శృతి ప్రస్తుతం ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖకు అధ్యక్షులు గా పనిచేస్తున్నారు, జాతీయ కార్య వర్గానికి ఎన్ని కైన వేనేపల్లి శృతి కి జాతీయ, రాష్ట్ర శాఖ ల ఆఫీస్ బేరర్స్ అభినందనలు తెలిపారు . తనపై నమ్మకం ఉంచి ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షులు సహదేవ్ యాదవ్ తో పాటు జాతీయ నాయకత్వానికి వేనేపల్లి శృతి కృతజ్ఞతలు తెలిపారు...



# గణేష్ ఉత్సవాలకు పోలీసుల అనుమతి తీసుకోవాలి - గట్టుపల్ ఎస్సై సంజీవరెడ్డి

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి ,ఆగస్టు 25:**

మండల ప్రజలంతా గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని గట్టుపల్ ఎస్సై సంజీవరెడ్డి అన్నారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులచే ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.విగ్రహాలు పెట్టే వారు విధిగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, విగ్రహాల వద్ద ఎట్టి పరిస్థితుల్లో డీజే పెట్టొద్దని చెప్పారు. ఎలాంటి గొడవలకు తావు లేకుండా శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద నిర్వాహకులకు పోలీసులు అందుబాటులో ఉంటామని అన్నారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఎస్ఐలు అంజయ్య సిబ్బంది పాల్గొన్నారు.




# మట్టి గణపతులను పూజించండి

## 42 వడివిజన్లో మట్టి గణపతి ప్రతిమలను అందించిన గుండు చందన పూర్ణచందర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పర్యావరణాన్ని కాపాడడానికి మట్టి గణపతులను పూజించాలని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ ఒక వెయ్యి, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కార్పొరేషన్ ద్వారా 300, మొత్తం 13 వందల మట్టి వినాయక విగ్రహాలను పంపించినందున సోమవారం రోజున రంగసాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్లో 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ గారు మాజీ కార్పొరేటర్ కేడల పద్మా జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం నాయకులతో కలిసి మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశంతో మన 42 వడివిజన్ కు 13 వందల మట్టి వినాయక విగ్రహాలను అందించినందుకు మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు, మేయర్ గుండు సుధారాణి లకు ధన్యవాదాలు తెలియజేస్తు, ప్రజలందరికీ కూడా రాబోయే వినాయక చవితి శు భాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈరోజు నుండి బుధవారం ఉదయం వరకు మట్టి వినాయక విగ్రహాలు రంగసాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్లో అందుబాటులో ఉంటాయని మట్టి గణపతులు కావలసినవారు ప్రజలందరూ మహిళా స్వశక్తి భవన్ కు వచ్చి ఉచితంగా తీసుకువెళ్లగలరని గుండు చందన పూర్ణచందర్ కోరారు. ఈ కార్యక్రమంలో



మాజీ కార్పొరేటర్ కేడల పద్మా జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం, నాయకులు బొలుగొద్దు అనిల్, కర్ర కుమార్, సయ్యద్ బషీర్, కంచ మల్లయ్య, వనం వేణు, అవునూరి కుమార్, పాలకుర్తి సుమన్, సోమ అనిల్, ఉప్పునూతల శివ, జింక కుమార్, మునుకుంట్ల విజయ, కానుగంటి పద్మావతి, చిట్ల హేమలత, బక్కి కల్పన, మునుకుంట్ల అరుణ, అదుప లలిత, మెప్మా సి ఓ ప్రవీణ్, ఆర్పీలు మాడిశెట్టి కవిత, ఏలుగు రమ, బక్కి రమాదేవి, చిమ్మని భార్గవి, కైరంకొండ మహేశ్వరి, ఓబీలు శంకేషి రాధిక, అదుప కవిత, మున్సిపల్ జవాన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వస్తున్న ఓపి, ఐపీ సేవలు, డెలివరీ కేసుల గురించిన వివరాలను వైద్యాధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లేబర్ రూమ్ ను పరిశీలించి ఎంతమంది వైద్యులు సిబ్బంది, షిఫ్టుల వారిగా విధులు నిర్వర్తిస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ కేసులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తారని, డెలివరీ అయిన తర్వాత ఎన్ని రోజులకు డిశ్చార్జ్ చేస్తారని, సెక్షన్ ఆపరేషన్లు, హై రిస్క్ కేసుల ట్రీట్మెంట్ గురించి కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఎక్స్ రే యూనిట్ ను పరిశీలించారు. పలు వార్డులను సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి బాలింతలు, గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలకు వైద్యులు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. హై రిస్క్ కేసులకు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకునే విధంగా, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించేలా వైద్యులు సలహాలు సూచనలు చేయాలన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఇతర వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆశా కార్యకర్తలకు ఫిక్స్డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలి

- ఆరోగ్య బీమా పథకం అమలు చేయాలి
- పని వత్తిడి తగ్గించాలని రిటైర్డ్ మెంట్ బెన్ఫిట్ అమలు చేయాలని.

**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి...**

కామారెడ్డి కలెక్టరేట్ ముందు ఆశా వర్కర్ల ధర్నా ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదు కందూరి చంద్రశేఖర్ %జుఖు% జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా కార్యకర్తలకు ఇచ్చిన 18 వేల ఫిక్స్డ్ వేతనం అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పారితోషికం పేరుతో కేంద్రం ప్రభుత్వం తెచ్చిన స్కీమ్ వర్కర్లలో ఆశా వర్కర్లు ఆరోగ్య కేంద్రాలలో పని చేసే ఇతర ఉద్యోగులకన్న ఎక్కువగా పని చేస్తున్నారని, ఉదయం ఆరుగంటల నుండి రాత్రి పడుకునే వరకు ఎప్పుడు ఎవ్వరికీ ఏ ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ముందుగా ఆశా వర్కర్లు ముందు ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు... గ్రామాలలో టిబి సర్వేలు, కుటుంబ సర్వేలు, డెంగీ కేసులు నమోదు, పెండ్లి అయ్యిన దగ్గర నుంచి టార్గెటెడ్ గా మొదటి రోజు నుంచి గర్భ నిర్ధారణ వివరాలు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. కరోనా కష్ట కాలం లో ఆశా వర్కర్లు చేసిన సర్వీస్ కు అదనపు పారితోషికం ఇస్తామని చెప్పి నేటికి ఇవ్వలేదన్నారు....చాలి చాలని పారితోషికం తో కుటుంబాలు గడవక అప్పులు పాలు అవుతున్న ఆశా వర్కర్లు సుగర్, బీపీలు వచ్చి చనిపోయిన సందర్భాలు ఉన్నాయని అని ఆయన అన్నారు.. ప్రతీ ఆశ వర్కర్ల కు ఫిక్స్డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని, సవంత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని, చనిపోయిన వారికి మట్టి ఖర్చుల కింద ఏభై వేలు ఇవ్వాలని, అర్హులైన వారికి %ూచీవీ% లుగా



అవకాశం కల్పించాలని, రిటైర్డ్ మెంట్ బెన్ఫిట్ కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన వారికి ఆసరా పింఛన్లు ఇవ్వాలని, నిరుపేదలైనా ఆశా వర్కర్లకుఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలని వారు డిమాండ్ చేశారు.. ఈ నెల చివరి నాటికి ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కాక పోతే సెప్టెంబర్ ఒకటవ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమం ఉంటుందని జిల్లా లో ప్రతి ఒక్క ఆశా కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని నెమ్మాది పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఇందిరా కార్యదర్శి రాజశ్రీ జిల్లా నాయకులు రవీందర్ మమత పద్మ మంజుల అనిత కృష్ణవేణి నాశ్రీన్ విజయ ప్రమీల శశికళ నాగమణి శారద సిద్ధవ శాంత లావణ్య లలిత గంగమణి పల్లవి మణెమ్మ సవిత శోభ కామేశ్వరి నాగరాణి మమత తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 25,**

గణేష్ నవరాత్రులను శాంతియుతంగా నిర్వహించుకోవాలని మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఉత్సవ శాంతి కమిటీసమావేశం సోమవారం నిర్వహించారు వినాయక విగ్రహాలు పెట్టే ఉత్సవ కమిటీ సభ్యులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అనుమతి లేనిదే డీజేలు పెట్టరాదని వారున్నారు ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి నాంపల్లి ఏ ఎస్ ఐ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# గ్రీవెన్ సెల్ లో కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కి వినతిపత్రం ఇచ్చిన 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ లో స్థానిక డివిజన్ లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులకు గురి అవుతున్నారని వృద్ధులకు స్థానిక డివిజన్ ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదుల మేరకు కార్పొరేటర్ పల్లం పద్మ రవి సోమవారం గ్రీవెన్ సెల్ సందర్భంగా మున్సిపాలిటీలో మహానగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ గారికి నగరంలో మరియు డివిజన్లో ఎక్కువగా కోతులు కుక్కల బెడదా ఉందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మర్యాదపూర్వంగా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరింగింది.



# ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరంలోనే పాత రోజులు మళ్లీ పాత రోజులు తీసుకొచ్చారు

### బిఆర్ ఎస్ యువనేత కాతోజు వినోద్ వినోద్ కుమార్

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ఆగస్టు 25 /**

మిర్యాలగూడ మండల పరిధిలో అన్నారంలో యూరియా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు.ఉదయం 3 గంటల నుంచి యూరియా కోసం ఆధార్ కార్డులతో చెప్పులతో క్యూ కట్టిన పడి కాపులు కాస్తున్న రైతులు...ఒక ఆధార్ కార్డు కు రెండు యూరియా బస్తాలు ఇస్తామని కలెక్షన్ చేసి రోడ్డుపై పారేసిన నిర్వాహకులు...సిఫార్సులు అందిన వారికే పదుల సంఖ్యలో బస్తాలు...పోలీసుల పహారా పెట్టి రైతులను కంట్రోల్ చేస్తున్న వైనం...హరిగోశలు పడుతున్న రైతులు...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు పడ్డ గోస ఇప్పుడు అదే పద్ధతి కొనసాగుతుందని రైతుల ఆగ్రహం...ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లోనే పాత రోజులు మళ్లీ తీసుకొచ్చాడంటూ విమర్శలు చేస్తున్న రైతులు... కెసిఆర్ రైతులను ఆపద్బాంధవుడిలా ఆదుకున్నాడు...ఇప్పుడున్న రేవంత్ మాత్రం రైతులను హరిగోశలు పెట్టిస్తున్నాడు అంటున్న రైతన్న... ప్రభుత్వం స్థానిక మంత్రి అధికారులు వెంటనే స్పందించి యూరియా కొరత లేకుండా చేయాలని రైతుల విన్నపాలు... చేస్తున్నారు



# మండలస్థాయి క్రీడ పోటీలను ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఆగస్టు 25**

మిర్యాలగూడలో గవర్నమెంట్ కాలేజీలో అండర్ 14 ,17బాలికలకు వాలీబాల్ కబడ్డీ కోకో పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో అద్భుత ప్రతిభ చూపించి మిర్యాలగూడ మండలాన్ని రాష్ట్రస్థాయిలో పేరు తేవాలని అన్నారుప్రతి పాఠశాలలో తప్పనిసరిగా క్రీడలు నిర్వహించాలని విద్యార్థులను ప్రోత్సహించాలని పీటీ లను కోరారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రవి నాయక్ పీటీ లు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రత్నం ,మనోహరి, ఇందిర తదితరులు పాల్గొన్నారు



# కోదాడ ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, చెక్కులను అందజేయడం జరిగింది

**నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం, సూర్యాపేట జిల్లా**

ఈరోజు కోదాడ శాసన సభ్యురాలు మన నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్ పద్మావతి రెడ్డి ఆదేశాలతో కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిలుకూరు మండలంలోని 22 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు , కోదాడ ఆర్డిఓ , చిలుకూరు తాసిల్దార్ ధ్రువ కుమార్ , మండల పార్టీ అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు ,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యడవల్లి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి పెంద్రాతి హనుమంతరావు, చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు సోందుమియా , సోషల్ మీడియా కోఆర్డినేటర్ జానీ పాషా, కొండ నరేష్, కొండాపురం రామకృష్ణ, అమృనాయక్, రాజేష్ నాయక్, ఇంకా చిలుకూరు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు ,గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొనడం జరిగినది...




# మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### ఉపాధ్యక్షులుగా పేశెట్టి లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శిగా గౌలపల్లి మల్లేష్ యూత్ అధ్యక్షుడిగా పడమటి దయాకర్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న సంఘం భవనంలో సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు గాదె తిరుపతి తెలిపారు. గత రెండు నెలల క్రితం అధ్యక్షుడుని ఎన్నుకోగా మిగతా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు . ఉపాధ్యక్షులుగా పెశెట్టి లక్ష్మీనారాయణ, పట్లోళ్ల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా గౌలపల్లి మల్లేశం, జాయింట్ సెక్రెటరీ లుగా పటేల్ లక్ష్మణ్, బిట్ల రవి, నాగం దేవేందర్, బొల్లు రాజు, మామిడి రాములు, కోశాధికారిగా మైదాపు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులుగా సల్ల రామచందర్, మంద్రు అంజయ్య, రాజన్న గారి నారాయణ, సిద్ధి రాములు, ఎర్ర సాయిలు, లీగల్ అడ్వైజర్ గా నాగం సాయిబాబా ,సలహాదారులుగా గాదె సత్తయ్య, మెరుగు అంజయ్య, నాగం నాగరాజు,పట్లోళ్ల శ్రీనివాస్, గోలి వసంతం, నక్క గంగాధర్, మామిడి రమేష్, పోశెట్టి వెంకన్న, యూత్ అధ్యక్షులుగా పడమటి దయాకర్, ప్రధాన కార్యదర్శిగా నాగం ఆదిత్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



# రైతులకు యూరియా సరఫరా చేయాలని సిపిఐ డిమాండ్

**ముదిగొండ, నీలగిరి వార్త ఆగస్టు 25 :**

రైతులకు సరిపడా యూరియా ఎరువులు సరఫరా చేయాలని కోరుతూ సిపిఐ మండల కార్యదర్శి రావులపాటి శ్రీనివాసరావు సోమవారం ముదిగొండ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెంట్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతులను యూరియా కోసం ఇబ్బందులు పడేలా చేస్తున్నారు. ఇది అన్యాయం" అన్నారు.సిపిఐ పార్టీ ఆదేశాల మేరకు తొలుత వినతిపత్రం సమర్పిస్తున్నామని, సమస్యను పరిష్కరించకపోతే ధర్నాలు, రాస్తారోకోలు వంటి ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. "ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల పరిస్థితిని గుర్తించి వెంటనే యూరియా సరఫరా చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకుడు గంగాదరి బాబు తదితరులు పాల్గొన్నారు.



# భార్య హత్య చేసిన తప్పించుకొని తిరుగుతున్న నిందితుని అరెస్టు చేసిన మట్టేవాడ పోలీసులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ కేసు వివరాలు ఏమనగా దిర్శనపల్లి గ్రామం, నూతనకల్లు మండలం, సూర్యాపేట జిల్లాకు సంబంధించిన బాదావత్ అశోక్ కూతురైన గౌతమి కి మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, బాల్య తండా గ్రామానికి చెందిన బానోతు గణేష్ అనే వ్యక్తికి ఇచ్చి 2025 సంవత్సరము మే నెలలో పెండ్లి చేసినాడు. పెండ్లి సమయంలో బాదావత్ అశోక్ కట్న కానుకల క్రింద గణేష్ కు 2.5 లక్షల నగదు మరియు బంగారు చేను, ఉంగరం సుమారు రెండు తులాలు గలవి పెట్టి, అతని తల్లికి సుమారు ఒక తులం గల బంగారు ఆకుల పూస్తె చేయించి, అశోక్ తన కూతురు గౌతమికి సుమారు15 తులాల బంగారు ఆభరణాలు చేయించి, తన పేరు మీద గల 150 గజాల భూమిని కూడా తొందరలోనే తన అల్లుడైన బానోతు గణేష్ పేరు మీద చేపిస్తానని అనగా, సదరు బానోతు గణేష్ తన భార్య గౌతమిని పెళ్లి జరిగిన నెల వరకు బాగానే చూసుకొని ఆ తర్వాత నుండి ఆటో కొనడానికి అదనపు కట్నం కావాలని భార్యని మానసికంగా మరియు శారీరకంగా హింసించగా బాదావత్ అశోక్ తన అల్లుడు బానోతు గణేష్ కి లక్ష రూపాయలు ఇవ్వగా, అట్టి డబ్బులతో ఫైనాన్స్లో ఆటోను కొనుగోలు చేసి గత జూలై నెల నుండి వరంగల్, హంటర్ రోడ్డు లోని పద్మావతి గార్డెన్స్ ప్రక్కనగల ఇంటిలో తన భార్యతో నివాసం ఉంటూ ఆటో తోలగా వచ్చిన డబ్బులు తన అవసరాలకు జల్సా లకు సరిపోవడం లేదని, మరల తన భార్య అయిన గౌతమిని ఇబ్బందులకు గురి చేస్తుండగా బాదావత్ అశోక్ మరల ఒక లక్ష రూపాయలు తన అల్లుడు గణేష్ కి ఇవ్వగా అట్టి డబ్బులతో అతను మేకలను కొని అతని స్వగ్రామంలో అతని తండ్రికి అప్పచెప్పినాడు. ఆ తర్వాత నుండి కూడా సదరు గణేష్ తన భార్య అయిన గౌతమితో సరిగా కాపురం చేయకుండా పదవ తరగతిలో తన క్లాస్మేట్ అయిన అంజలితో గల పరిచయంతో ఆమెను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకొని దానికి గాను అడ్డుగా ఉన్న తన భార్యను చంపాలని పథకం ప్రకారంగా, గత నెల నుండి తన మామ అశోక్ తనకు ఇస్తానన్న 150 గజాల భూమిని ఇంకను తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వలేదని కోపంతో గౌతమిని మానసికంగా, శారీరకంగా హింసిస్తూ ఉండగా పెద్దమనుషులైనా బాదావత్ రమేష్, భూక్య కృష్ణ ల సమక్షంలో పంచాయతీ కూడా జరిగినవి. అయినా కూడా బానోతు గణేష్ ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాకపోగా ఇంకనూ తన భార్య గౌతమిని అదనపు కట్నం తీసుకురమ్మని హింసిస్తూ మొన్నటి రోజు అనగా తేదీ 23.05.2025 రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో తన భార్య గౌతమి నిద్రలో ఉండగా నిందితుడు గణేష్ బెడ్ షీట్ తో ఆమె ముఖానికి బిగించి, ఊపిరి ఆడకుండా చేసి కర్కశంగా చంపడం జరిగినది. ఆ తర్వాత సదరు నిందితుడు తనకు ఏమీ తెలియనట్టుగా గౌతమి పిలిచినా పలకడం లేదంటూ తన పెద్దమ్మ కొడుకు అయిన కుమార్ కి చెప్పగా కుమార అతని భార్య వచ్చి చూసి గౌతమిని లేపిన కూడా లేవకపోవడంతో 108 ద్వారా ఎం.జి.ఎం ఆసుపత్రిలో అడ్మిట్ చేయించగా డాక్టర్ గారు పరీక్షించి చనిపోయినదని నిర్ధారించగా, సదరు నిందితుడు అప్పటినుండి తప్పించుకొని తిరుగుతూ ఈరోజు తన స్వగ్రామము పోవడం కొరకు వరంగల్ రైల్వే స్టేషన్ కు వెళుతూ మార్గమధ్యలో వరంగల్ చౌరస్తా వద్దకు రాగా పోలీసు వారు పట్టుకోవడం జరిగింది. సదరు నిందితుడు బానోతు గణేష్ ను గౌరవ కోర్టులో హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్కు పంపనైనది. ఈ కేసులో నేరస్థుడైన బానోతు గణేష్ ను 24 గంటల్లోనే పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన ఎన్. కరుణాకర్ ఇన్స్పెక్టర్, ఎస్. శివ కృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్, రాజేందర్ హెడ్ కానిస్టేబుల్, రామ్ కుమార్ విజయ్ కానిస్టేబుల్ లను ఏఎస్పీ, వరంగల్ అభినందించినారు.

**నిందితు వివరములు:**

బానోతు గణేష్, తండ్రి పేరు: వస్త్ర, వయస్సు: 23 సంవత్సరములు, కులం: లంబాడా, వృత్తి :ఆటో డ్రైవర్, నివాసము: బాల్య తండా గ్రామం, మరిపెడ మండలము, మహబూబాబాద్ జిల్లా, ప్రస్తుత నివాసము సాయి నగర్ కాలనీ, పద్మావతి గార్డెన్స్ దగ్గర, హంటర్ రోడ్, వరంగల్.

# ఎస్ టి పి ఏర్పాటుకు అంచనాలు తయారు చేయండి

**- బల్దియ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ - జూ పార్కులో క్షేత్రస్థాయి పరిశీలన - వినాయక నిమజ్జన చెరువుల పరిశీలన**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జూ పార్కులో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి)ఏర్పాటు కు అంచనాలు తయారు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ లోని జూ పార్క్ లోపల క్షేత్ర స్థాయిలో డ్రైనేజీ తో పాటు ఆర్ 1 స్మార్ట్ రోడ్, జూ పార్క్ నుండి భద్రకాళి బండ్ కు వెళ్ళు నాలా ను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జూ పార్కులో ఎస్టిపి ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించి అందుకు అనుగుణం గా అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

వినాయక నిమజ్జన చెరువు పరిశీలన.వినాయక నిమజ్జనం సందర్భం గా బల్దియా పరిధి లో గల పద్మాక్షి చెరువు సిద్ధేశ్వర గుండం,బంధం చెరువు,హసన్పర్తి చెరువు, చిన్న వడ్డేపల్లి చెరువు కట్ట మల్లన్న చెరువు లను కమిషనర్ పరిశీలించి తగు ఏర్పాటు చేయాలని లైటింగ్ ,మంచి నీటి వసతి, రోడ్ల మరమ్మత్తులు భారీ కెడ్ల ఏర్పాటు తదితర వసతులు కల్పిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

అనంతరం ఖిలా వరంగల్ లోని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) కు.చెందిన చిల్డ్రన్ పార్కును పరిశీలించి పార్క్ అభివృద్ధి చేపట్టాల్సిన పనులను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ జోషి సి.ఎం.హెచ్.ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు మాధవి లత కుడా ఈ ఈ బీమ్ రావు డి ఈ లు రవి కిరణ్ శివానంద్ కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్ సతీష్ సానిటరీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి - సీపీఎం డిమాండ్

**ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 25.**

ముదిగొండ: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా సోమవారం ముదిగొండలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మాట్లాడుతూ, రూ. 2 లక్షల రైతు రుణమాఫీ ఇంకా పూర్తిగా జరగలేదని అన్నారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికి కాకుండా, అధికార పార్టీ నాయకులకు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. అర్హులైన ప్రతి మహిళకూ నెలకు రూ. 2500, అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తమ సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ సునీత ఎలిజబెత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# వరంగల్ కాశీబుగ్గ మండల ప్రధాన కార్యదర్శిని పరామర్శించిన

**- బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**





బిజెపి సీనియర్ నాయకులు, కాశిబుగ్గ మండల ప్రధాన కార్యదర్శి సొల్లేటి రాఘవచారి కి నిన్న అనగా 24/08/2025 రోజున రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి యొక్క ఆరోగ్య క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ. తోపాటు కాశీబుగ్గ మండల అధ్యక్షులు అపూరూప సాయి నేత ,బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీ నోముల రతన్ గారు, శ్రీ కోమాకుల నాగరాజు , జిల్లా ఉపాధ్యక్షుడు ఎరుకల రఘున రెడ్డి , మండల ఉపాధ్యక్షులు శ్రీ మామిడాల సతీష్ , సత్యనారాయణ , అల్లి అజయ్ గారు, శ్రీ బ్రహ్మాచారి , పోలేపక నవీన్ , పల్లంకొండ కోటి తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ముదిగొండ రేషన్ డీలర్ల వినతిపత్రం సమర్పణ

**ముదిగొండ, నీలగిరి వార్త ఆగస్టు 25 :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రేషన్ డీలర్ల ఆందోళనలో భాగంగా ముదిగొండ మండల రేషన్ డీలర్లు సోమవారం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తమ సమస్యలను తెలియజేశారు.రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు డీలర్లు తహసీల్దార్ సునీత ఎలిజిబెత్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "రేషన్ దుకాణాల నిర్వహణలో మాకు ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించకపోతే జీవనం సాగించడం కష్టతరం అవుతోంది. తక్కువ కమిషన్ వలన కుటుంబ పోషణ కష్టమవుతోంది. పీవోఎస్ యంత్రాలలో తరచూ సాంకేతిక సమస్యలు రావడం వలన వినియోగదారుల వద్ద విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. మాపై తప్పుడు ఆరోపణలు మోపి శిక్షలు విధించడం అన్యాయం" అని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే డీలర్ల డిమాండ్లను పరిశీలించి, సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. "ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో మేమే ముఖ్యమైన భూమిక పోషిస్తున్నాం. అయితే, మేము ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటూ పని చేయడం సాధ్యం కాదు. డిమాండ్లను పరిష్కరించకపోతే మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని రేషన్ డీలర్లు హెచ్చరించారు.వినతిపత్రాన్ని స్వీకరించిన తహసీల్దార్ సునీత ఎలిజిబెత్, రేషన్ డీలర్ల సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి, తగిన చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.



# బెయిల్ కండిషన్లు ఉల్లంఘించిన సైబర్ నేరస్తుడు అరెస్ట్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



మార్చి 2025లో తిరుమల హ్యాచరీస్‌లో పనిచేసే మేకల శ్రీనివాస్‌కు ఒక నకిలీ నెంబర్ నుండి మెసేజ్ వచ్చి, తన స్నేహితుడు కొత్త నెంబర్ నుండి పంపాడని నమ్మించి, "M/s. OM SAI TRADERS అకౌంట్‌కు రూ.1,68,00,000/- రూపాయలు పంపించేశారు. తర్వాత అది సైబర్ మోసం అని గుర్తించి, శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో Cr.No.21/2025 కేసు నమోదు చేశారు.విచారణలో సంజీత్ కుమార్ సింగ్ ఏ పింటూ సింగ్ (ఉ.ప్ర.) నేరానికి సంబంధించి అరెస్ట్ చేయబడి, జైలు పంపించబడ్డాడు. అనంతరం కోర్టు షరతులతో బెయిల్ ఇచ్చి, ప్రతి ఆదివారం వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో సంతకం చేయాలని ఆదేశించింది.అయితే, నిందితుడు 03-08-2025న హాజరు కాలేదు. దాంతో %ూజూ% సైబర్ క్రైమ్ శ్రీ గిరికుమార్ కల్కోట కోర్టులో మెమో వేశారు. కోర్టు 19-08-2025న నిందితుడిని మళ్లీ అరెస్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు 24-08-2025న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి, పరకాల సబ్ జైలుకు తరలించారు.

బెయిల్ షరతులు ఉల్లంఘిస్తే కోర్టు ద్వారా బెయిల్ రద్దు చేసి తిరిగి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంలో TGCSB డైరెక్టర్ శిఖా గోయల్, %ూూ% ఏసీపీ గిరికుమార్ కల్కోట ని అభినందించారు.

# పొదుపులతో ఆర్థిక స్వాలంబన సాధించాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పరపతి సంఘ సభ్యులు పొదుపులు సక్రమంగా చెల్లిస్తూ ఆర్థిక స్వాలంబన సాధించాలని ప్రొఫెసర్ కట్టగాని రవీందర్ గౌడ్ అన్నారు.గౌడ పరపతి సంఘం 13 వ వార్షికోత్సవ సమావేశం హన్మకొండ లోని ఎర్రగట్టు గుట్ట ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పరపతి సంఘ సభ్యులు పొదుపులు సక్రమంగా చెల్లించడం వల్ల అవసరం ఉన్న సభ్యులకు సహాయం చేసిన వారమౌతామన్నారు. అనంతరం 13 వ వసంతంలో అడుగు పెడుతున్న తరుణంలో నూతనంగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా కొయ్యేడి గుంశావలి, ప్రధాన కార్యదర్శి గడీల వెంకన్న గౌడ్, కోశాధికారిగా చామకూరి రాములు గౌడ్, ఉప కోశాధికారిగా తాళ్లపెల్లి రాకేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘం బలోపేతం కోసం పని చేస్తామని ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, మార్క రవి గౌడ్,సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం లో అలసత్వం తగదు

**జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివిధ విభాగాలకు సంబంధించి 88 ఫిర్యాదుల స్వీకరణ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం లో అలసత్వం తగదని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా. 1.ఇంజనీరింగ్....34 2.హెల్త్ సానిటేషన్.....06 3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)..01 4.టౌన్ ప్లానింగ్...45 5.నీటి సరఫరా.....02 మొత్తం = 88 ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి హెచ్ ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి నూతన బస్ సర్వీస్

## - కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సోమవారం కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి వరంగల్ బస్టాండ్ వరంగల్ బస్టాండ్ నుండి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వరకు ఆర్టీసీ బస్సు సేవలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయా ఊకల్ హవేలీ, కోనేమాకుల, ధర్మారం,జాన్ పీర్, వరంగల్ బస్టాండ్ మీదుగా వెళ్తుందని అన్నారు. టెక్స్టైల్ పార్క్లో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బందితో పాటు సమీప గ్రామ ప్రజలకు బస్ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నదని, ఉచిత బస్సు సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడితేనే పరిశ్రమల అభివృద్ధి వేగవంతమవుతుంది" అన్నారు. ఇండస్ట్రీ విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రజా అవసరాల మేరకు రవాణా శాఖతో చర్చించి బస్ సర్వీస్ ఏర్పాటు చేస్తామని,భవిష్యత్తులో మరిన్ని మార్గాల్లో కొత్త బస్సులను అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, "పారిశ్రామిక అభివృద్ధి కేవలం పరిశ్రమల స్థాపనతో మాత్రమే కాదని, కార్మికుల సంక్షేమంతో కూడిన అభివృద్ధి కావాలని, కార్మికులు ముఖ్యంగా మహిళల ఇబ్బందులు కలుగకుండా, సమయానికి తమ ఉద్యోగ స్థానాలకు చేరుకునేందుకు సరైన రవాణా సౌకర్యం ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. కార్మికుల పనివేళల ప్రకారం బస్సు నడపాలని కోరారు. యంగ్ వన్, గణేశా కంపెనీ ప్రతినిధులు కూడా కృషి చేశారని అన్నారు. త్వరలో మరిన్ని ప్రాంతాల నుండి కెఎం టిపి కు బస్సు సేవలు కల్పిస్తామని అన్నారు.

ఈ కొత్త ఆర్టీసీ బస్సు సేవలు రోజు ఉదయం, సాయంత్రం వరంగల్ నుండి కెఎంటిపి వరకు, కెఎం టిపి నుండి వరంగల్ బస్టేషన్ వరకు నడుప బడుతుందని అన్నారు. తద్వారా అనేకమంది కార్మికులు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. కార్మికులు ఈ కొత్త సదుపాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఐడిసి జోనల్ మేనేజర్ అజ్మీరా స్వామి నాయక్, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, యంగ్ వన్, గణేశా మేనేజర్ లు కృష్ణమూర్తి, ఎంవి రెడ్డి, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపిడిఓ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# జనహిత పాదయాత్రలో పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 04:00 గంటలకు వర్దన్నపేట నియోజకవర్గం ఇల్లంద మార్కెట్ యార్డ్ నుండి వర్దన్నపేట అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహించనున్న జనహిత పాదయాత్రలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వీరితో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొననున్నారు. ఈ జనహిత పాదయాత్ర లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, అన్ని మండలాలు మరియు మున్సిపాలిటీకీ చెందిన సమన్వయ కమిటీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ జడ్పీటీసిలు, మాజీ ఎంపీపీలు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, దేవాలయ కమిటీ చైర్మన్లు, రాష్ట్ర, జిల్లా కమిటీల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో జనహిత పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నా అని పిలుపునిచ్చారు.

# జననేతకి జనహిత్ జనహిత పాదయాత్రలో పాల్గొన్న రాష్ట్రం మంత్రి కొండా సురేఖ- మురళీధర్ రావు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వర్దన్నపేట నియోజకవర్గంలో ఈరోజు జరుగుతున్న రెండో విడత జనహిత పాదయాత్రలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ- కొండ మురళీధర్ రావు పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ పిసిసి జనహిత పాదయాత్ర నిమిత్తం హనుమకొండ జిల్లా కి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి పూలమాలతో ఘన స్వాగతం పలికిన కొండా దంపతులు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి శనివారంలోగా వివరాలను అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నుండి ప్రజల నుండి వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 92 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం పై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని అందుకు తగ్గట్టు వివిధ శాఖలకు అందిన ఆర్జీలను ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిశీలించి శనివారంలోగా వివరాలను అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆనంద ఆర్పిని ఆత్మీయ వీడ్కోలు సన్మానం

## - ఆనంద ఆర్పి కి శానిటేషన్, పేషంట్ కేర్ సెక్యూరిటీ కార్మికుల సన్మానం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి లో గత కొన్ని నెలల క్రితం డిప్యూటీ నర్సింగ్ సూపర్డెంట్ పోస్ట్ కాళీ సందర్భంలో అదే ఆసుపత్రి లో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్గా పనిచేస్తున్న ఆనంద్ అర్పిని నీ ఇంచార్జ్ డిప్యూటీ నర్సింగ్ సూపర్డెంట్ గా నియమించారు నియమించిన రోజు నుండి వారు తన విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. పేద ప్రజలకు నర్సింగ్ సేవలు అందించడంలో లోటుపాట్లు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ డిప్యూటీ నర్సింగ్ సూపర్డెంట్ ను నియమించటంతో పాటు ప్రస్తుతం ఇన్చార్జి డిప్యూటీ నర్సింగ్ సూపర్డెంట్ ఉన్న ఆనంద అర్పిని ని నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో రెగ్యులర్గా డిప్యూటీ నర్సింగ్ సూపర్డెంట్ గా నియమించింది. ఈ కార్యక్రమంలో శానిటేషన్ పేషంట్ కేర్, సెక్యూరిటీ మూడు విభాగాల కార్మికులు కలిసి ఆనంద అర్పిని మేడంని ఘనంగా సన్మానించారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న గచ్చిబౌలి శ్రీ భద్రకాళి పీఠం సింధు మాతాజీ

సోమవారం దేవాలయమును హైదరాబాదులోని గచ్చిబౌలిలో గల శ్రీ భద్రకాళి పీఠం" కు చెందిన సింధు మాతాజీ ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన సింధు మాతాజీ కి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. పూజానంతరం ఆలయ మహామండపంలో శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు ఆధ్వర్యవమున అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాతాజీ వెంట టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.వి శ్రీనివాస్ రావు, భైరవ్, మల్లిఖార్జున్, సునిలా తదితరులున్నారు.



# గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు. మట్టి గణేష్ విగ్రహాల గురించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు రూపొందించిన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు టీజీపిసిబి నిర్వహంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలొ బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టి చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్బంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జనహిత పాదయాత్ర కు జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కొండా దంపతుల ఆదేశం మేరకు కొండా దంపతుల నాయకత్వంలో పాదయాత్ర సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఓసిటీ క్యాంప్ ఆఫీస్ దగ్గర 200 కార్లలో 200 2 వీలర్ బుల్లెట్లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహరల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఏఐసిసి పిసిసి నాయకులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వర్ధన్నపేటకు పాదయాత్రకు విచ్చేస్తున్న సందర్భంగా కొండా దంపతుల నాయకత్వంలో ఘన స్వాగతం పలుకుతూ ఓ సిటీ క్యాంప్ ఆఫీస్ నుండి వెంకట్రామ జంక్షన్ కాశిబుగ్గ పోచమ్మ మైదాన్ మీదుగా ఎంజీఎం మున్సిపల్ కార్పొరేషన్ మీదుగా హంటర్ రోడ్డు సిఎస్ఆర్ గార్డెన్ వర్ధన్నపేటకు పెద్ద ర్యాలీ గా బయలుదేరామని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ నల్గొండ రమేష్ కొత్తపల్లి శ్రీనివాసు మడిపల్లి కృష్ణ కత్తెరసాల వేణుగోపాల్ మబ్బు ప్రవీణ్ కార్పొరేటర్లు ఓని స్వర్ణలత భాస్కర్ వాసుకుల బాబు సోమిశెట్టి ప్రవీణ్ సురేష్ జోషి బాల్నేసురేష్ ముష్క మల్ల అరుణ సుధాకర్ కావేటి కవిత పోశాల పద్మ బైరా బోయిన ఉమా దామోదర్ యాదవ్ పల్లం పద్మా రవి భోగి సువర్ణ సురేష్ గుండు చందన పూర్ణ చందర్ మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# శ్వేతార్క గణనాధునికి గజారోహణం

## కాజీపేట పురవీధుల్లో గజవాహన సేవలో గణనాథుడు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో ఆదివారం సాయంత్రం కాజీపేట పురవీధుల్లో స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ ఉత్సవమూర్తులను గజవాహన సేవను నిర్వహించారు స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ కాషాయం జెండాను ఊపి ప్రారంభం చేశారు కాజీపేటలో రెండవసారి ఈ గజారోహణ ఊరేగింపు చేయడం చాలా గర్వకారణం అని ఆయన తెలిపారు శ్రీమతి భ్రమరాంబ కూచిపూడి నృత్య కళాశాల నుండి కోలాట నృత్య ప్రదర్శనలు దేవాలయ కార్యకర్తలు చే భక్తులచే కోలాటాల నడుమ ఊరేగింపు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సునీత మహేశ్వరి ఉమాదేవి కళ్యాణి శర్మ కవిత భాస్కర రావు గంగుల రాజిరెడ్డి తుమ్మ శ్రీనివాస్ అర్చకులు తదితరులు పాల్గొన్నారు. అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ యొక్క ఊరేగింపు నిర్వహించడం జరిగింది. దేవాలయంలో జరిగే ప్రతి పెద్ద ఉత్సవంలో ఈ యొక్క గజా వాహన సేవ ఉంటుందని ఆయన తెలిపారు అనంతరం దేవాలయంలో ఉన్నటువంటి అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు.



# మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## కలెక్టరేట్ లో కలెక్టర్ చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన అధికారులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు, కాలుష్యానికి గురవుతాయాని, అందుచేత కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణం పట్ల ప్రజల్ని చైతన్యపరిచే విధంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతులను ప్రతిష్టించి పూజిద్దాం అనే నినాదంతో రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వినాయక విగ్రహాల పంపిణి కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అధికారులు ప్రారంబించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షించాలని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేస్తున్నది ప్రజా హిత యాత్ర పిచ్చి యాత్ర

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మీడియాతో బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ వేములవాడ పట్టణం బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేస్తున్నది ప్రజా హిత యాత్ర పిచ్చి యాత్ర. "కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ను ఖతం చేసే యాత్ర".

జగిత్యాల చొప్పదండి కరీంనగర్ లో దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ ఉమ్మడి ప్రజలను దొంగలని చెప్పడమే. ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన మహేశ్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.

బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ అధ్యక్ష పదవి నుండి తీసేశారని మహేశ్ గౌడ్ గతంలో చెప్పిండు ఇప్పుడేమో బండి సంజయ్ దేశ్ ముఖ్, దొర అని మాట్లాడుతున్నడు. ఎప్పుడు ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. బహుశా ఆయనకు మతి భ్రమించినట్లుంది. మహేశ్ గౌడ్ ను ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి పొద్దున్నే లేస్తే కరీంనగర్ ప్రజలకు ఏం చేయాలని తపించే కరినగరం ముద్దుబిడ్డ బండి సంజయ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచి కరీంనగర్ ప్రజలకు వెన్నుపోటు పొడిచిన పార్టీ కాంగ్రెస్. ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు తీసుకొచ్చిన ఘనత బండి సంజయ్ దే మరి కాంగ్రెస్ పార్టీ ఈ 20 నెలల పాలనలో ఒక్క పంచాయతీకైనా నయాపైసా అయినా ఇచ్చిందా? దేశంలో 20 నెలల్లో పంచాయతీలకు ఒక్కపైసా ఇయ్యని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దే. ఒక్కటంటే ఒక్క పనైనా చేసిందా? ఫలానా పని చేసినం. కరీంనగర్ కు ఇచ్చిన ఫలానా హామీ నెరవేర్చినం అని చెప్పే దమ్ముందా మీకు? మీకు దమ్ముంటే కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి గత 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతు కోస్తుంటే నోరెందుకు మెదపడం లేదు? ఢిల్లీలో రాహుల్ ఒవైసీ రేవంత్ రెడ్డి మీరు కలిసి బీసీల పేరుతో ముస్లింలకు లాభం చేకూర్చాలని కుట్ర చేసింది మీరు కాదా? అందుకే బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించి 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టాలని బిల్లు రడీ చేసింది మీరు కాదా? బీసీ నాయకుడివైన నువ్వెందుకు మాట్లాడలేదు? మైనారిటీ ఓట్ల కోసం హిందువులకు అడుగడుగునా అన్యాయం చేస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? హిందువులపై దాడులు చేస్తున్న ఎంఐఎంతో పొత్తేందని ఎన్నడైనా కాంగ్రెస్ ను నిలదీశారా? వీటన్నింటిపై మాట్లాడుతోంది బండి సంజయ్ గారు, బీజేపీ నాయకులే కదా? మైనారిటీ ఓట్ల కోసం హిందువులను, హిందూ దేవుళ్లను కించపర్చే సంస్కృతి కాంగ్రెస్ దే. బరాబర్ హిందువుల గురించి, హిందూ దేవుళ్ల గురించి మాట్లాడతాం బండి సంజయ్ ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు (గత ఆరేళ్లలో) కరీంనగర్




పార్లమెంట్ అభివృద్ధి కోసం మొత్తం 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిండు బండి సంజయ్ దొంగ ఓట్లతోనే గెలిచాడు. అవి లేకుంటే బండి సంజయ్ గెలిచే వారే కాదని మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు దారుణం. దొంగ ఓట్లని చెప్పి కరీంనగర్ ప్రజల దొంగలని అంటరా? దొంగలని అవమానించడం సిగ్గు చేటు. మహేశ్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. నిరంతరం కరీంనగర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆరాటపడుతూ పోరాడే బండి సంజయ్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తున్నరు. 2019 ఎంపీ ఎన్నికల్లో 89 వేల 500 ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే ఈసారి ఏకంగా 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా బంపర్ మెజారిటీతో గెలిచింపి బండి సంజయ్ మా గుండె చప్పుడు అని చాటి చెప్పారు. అట్లాంటి నాయకుడిపై మీరా మాట్లాడేది? నిజామాబాద్ ప్రజలు నిన్ను దగ్గరికి కూడా రానీయడం లేదు. కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చిత్తుగా ఓడించిర్రు. జీవితంలో నువ్వు ఎప్పుడైనా గెలిచినవా? ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతిసారి చిత్తుగా ఓడిపోయినవ్. ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ గా కూడా గెలవలేకపోయినవ్. నిజామాబాద్ ప్రజల దెబ్బకు తట్టుకోలేక చేతులెత్తేసి పారిపోయిన పిరికి పందవు నువ్వు. కరీంనగర్ ప్రజలే ఆశ, శ్వాసగా బతుకుతూ వారి కోసం నిరంరతం పోరాడుతున్న బండి సంజయ్ గురించా మాట్లాడేది? కాంగ్రెస్ మెప్పుకోసమో హీరో కావాలనో సంజయ్ ని విమర్శిస్తే జనం నమ్మడానికి సిద్ధంగా లేరనే సంగతి గుర్తుంచుకోవాలి. ఇట్లనే మాట్లాడితే స్థానిక ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెడతారనే సంగతి గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నా అని మీడియా పారంగా తెలిపారు ఇచ్చట బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ సంటి మహేష్ రాహుల్ శ్రీకాంత్ కృష్ణ తదితరులు ఉన్నారు.

# బీజేపీ వేములవాడ రూరల్ మండల హెడ్ క్వార్టర్ లో మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం

## రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





కంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పై టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం వేములవాడ రూరల్ మండల హెడ్ క్వార్టర్ లో బిజెపి వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పరమేష్ మాట్లాడుతూ రెండు లక్షలకు పైగా ఓట్ల మెజారిటీ ఇచ్చి బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ పార్లమెంట్ మెంబర్గా గెలిపించుకున్న ఉమ్మడి కరీంనగర్ ఓటర్లను దొంగ ఓట్లు అనడాన్ని తీవ్రంగా ఖండించారు 42% బీసీ రిజర్వేషన్ అంటూ 10%ముస్లింలను బీసీలలో కలపడానికి తీవ్రంగా వ్యతిరేకించారు అదేవిధంగా నిత్యం ప్రజలతో ఉంటూ కరీంనగర్ పార్లమెంట్ ప్రజల శ్రేయస్సు కోసం అనేక అభివృద్ధి పనులకు నిధులను తెస్తున్నటువంటి బండి సంజయ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలందరి ముందు బేసరత్తుగా క్షమాపణ చెప్పాలి బిజెపి ఓట్ల దొంగతనం చేయాలి అనుకుంటే ఈరోజు అధికారంలో మీరు ఉండేవారు కాదు అన్నారు ముందు మీరు ఎన్నికల టైం లో ఇచ్చిన హామీల పూర్తిస్థాయిలో అమలు చేయండి హామీలను తప్పించుకోవడానికి మాత్రమే ఇలాంటి పిచ్చి వాక్కులు వాగుతున్నారని తక్షణమే సంజయ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బీజేపీ శ్రేణులను అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు తోట శేఖర్ వనపర్తి పరశురాములు మండల అధికారం ప్రతినిధి సుంకరి నరేందర్ మండల ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ శక్తి కేంద్రం ఇంచార్జ్ లు ఉప్పుల గౌతమ్ జంగం వంశీ చింతకుంట గౌతమ్ బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్ లక్కం తిరుపతి మారం రాజేందర్ సాగర్ల నరేష్ సీనియర్ నాయకులు సామోజ్ గౌతమ్ కొత్తపెల్లి గంగాధర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థులకు భోజనశాల షెడ్డు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం చేసిన

## - బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు నా లక్ష్యంఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసి బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ పైడి ఎల్లారెడ్డి తన సొంత నిధులతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేటప్పుడు ఇబ్బందిగా ఉండకూడదని షెడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ నేను ఉంటానని ముఖ్యంగా పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు తోడుగా ఉంటానని నాయకుడు అనే వాడు ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసే వాడు కాదు మనకు ఉన్న వాటిలో కొంత ఎదుటివారికి సహాయం అందించే వాడే నిజమైన నాయకుడని వారు తెలియజేశారు శాశ్వతంగా ఈ నియోజకవర్గానికి నా యొక్క సేవలు అందుతాయని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు గారు ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు గారు, ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగ రావు గారు, తాడ్వాయి మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి గారు ,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి కళ్యాణి , బిజెపి మండల నాయకులు ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది



# కైలాస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మట్టి వినాయకుల పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం నాడు జయప్రకాష్ నారాయణ కూడలిలో కైలాస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మట్టి వినాయకుల పంపిణీ కైలాస్ శ్రీనివాసరావు మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, కైలాస్ రాజేశ్వరరావు మాజీ కౌన్సిలర్, కైలాస లక్ష్మణరావు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, కస్తూరి నరహరి, పెన్సిల్వార్ శ్రీకాంత్, పరిహార్ కిరణ్, పిప్పిరి చందు, కైలాస అభినయ్, డిలీప్, కాస్ప రమేష్, కటిపల్లి రాంమోహన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శ్రీరాజరాజేశ్వరస్వామి సేవలో హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి సోమవారం రోజున శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన కోడె ముక్కు చెల్లించి, అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు అర్చకుల ఆశీర్వచనాలతో లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు ప్రోటోకాల్ సహాయక కార్యనిర్వాహణాధికారి గోవిందుల అశోక్ కుమార్ పర్యవేక్షకులు వేదాంతం శ్రీకాంతచార్యులు ఓడెపు వెంకట ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్ మహేష్ యాదవ్ తదితర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఆర్డీఓకు రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలని వినతిపత్రం అందజేత

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఐదు నెలల పెండింగ్లో ఉన్న కమిషన్ వెంటనే విడుదల చేయాలని రేషన్ డీలర్ల ఆందోళన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఐదు మాసాలుగా పెండింగ్ లో ఉన్న రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆర్డివో కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన రేషన్ డీలర్ల అధ్యక్షులు నాగభూషణం మంచాల నాగరాజు సార్ల దేవయ్య గంప రమేష్ మంచాల రాజు సంజీవ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు




# గణేష్ ఉత్సవాల సందర్భంగా నిమజ్జన శోభాయాత్ర మార్గమును ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ, కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాబోయే గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మరియు పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులతో కలిసి సోమవారం కామారెడ్డి పట్టణం నుండి వినాయక నిమజ్జనానికి సంబంధించిన రూట్లలో తిరిగి నిమజ్జనం జరిగే టెక్రియాల్ల్ చెరువు వరకు వెళ్లి పరిశీలించి చేయవలసిన ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు జిల్లాలో వైభవంగా జరుగుతాయని, ఈ ఉత్సవాల్లో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఎంతో సంతోషంగా పాల్గొంటారని అన్నారు. పండుగ వాతావరణం లో జరిగే ఈ ఉత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి అపాయం జరగకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, ఫైర్, విద్యుత్, వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, మత్స్య శాఖ, ఆర్ అండ్ బి తదితర శాఖలు వారికి కేటాయించిన విధులను సక్రమంగా చేసి నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడవలసినదిగా ఆదేశించినారు. ముఖ్యంగా వర్షాలు అధికంగా కురిచి టేక్రియాల్ చెరువు నిండుగా ఉన్నందున వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశృతి కలగకుండా మరింత కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే విశ్వహిందూ పరిషత్ నాయకులను గణేష్ శోభాయాత్ర సందర్భంగా పూర్తిగా అధికారులతో సహకరించి నిమజ్జన కార్యక్రమం సక్రమంగా జరిగే విధంగా సహకరించవలసిందిగా కోరినారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఎలక్ట్రికల్, ఫిషరీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిది**


వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం కు వ్యతిరేకంగా వేములవాడ రూరల్ కాంగ్రెస్ నాయకులు వకుళాభరణం శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు రంగు వెంకటేష్ ఎదురుగట్ల మాజీ సర్పంచ్ కరుణాకర్ బాలు శ్రీనివాస్ బొడ్డు రాములు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తనను అవమానపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలి

## - పట్టణ స్వర్ణకారుడు ఓం విశ్వకర్మ ఛానల్ రిపోర్టర్ దాసోజు శ్రీనివాస్ చారి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**







పట్టణ విశ్వజ్ఞ బ్రహ్మ వాట్సాప్ గ్రూప్లో పాకిస్తానోడివా, బంగ్లాదేశ్ వాడివా చిల్లర రాజకీయం కనీసజ్ఞానం లేదా అని నన్ను అవమానించారని కామారెడ్డి పట్టణానికి చెందిన దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ఈనెల ఆగస్టు 15వ తేదీన పట్టణ స్వర్ణకార సంఘం ముందు పట్టణ అధ్యక్షులు అయినటువంటి చక్రం జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం నేను సంఘ భవనంలో మీటింగ్ ఉందని చెప్తే వెళ్లడం జరిగింది. మీటింగ్ అయిన తర్వాత నేను ఇంటికి వెళ్దామని కిందికి రాగానే జెండా మధ్యలోకి వచ్చి ఉంది. వెంటనే నేను ఓం విశ్వ కర్మ ఛానల్ రిపోర్టర్ గా పనిచేస్తున్నాను కాబట్టి వెంటనే ఫొటోస్ వీడియోస్ తీసి నాతోటి జర్నలిస్టు మిత్రులకు పంపడం జరిగింది. ఇదే విషయంపైన అట్టి వార్తను విశ్వజ్ఞ బ్రహ్మ గ్రూప్ లో పెట్టడం జరిగింది, నేను గ్రూపులో పెట్టిన వెంటనే సంఘం సెక్రెటరీ గవ్వలపల్లి శ్రీనివాస్ బంగ్లాదేశ్ వాడివా, పాకిస్తాన్ వాడివా చిల్లర రాజకీయం కనీస జ్ఞానం లేదా నీకు తగిన బుద్ధి చెప్తాను అని నన్ను ఉద్దేశించి పెట్టడం జరిగింది, సంఘ సభ్యుడైన శ్రీధర్ వాయిస్ మెసేజ్ ద్వారా నన్ను ఖరీదోనివా , ఖరీదొనీవా అంటే దాని అర్థం నీకు ఎవరు దిక్కు లేనివాడివా, బిచ్చగానీ కంటే అద్మానమని గ్రూపులో చాటింగ్ చేయడం జరిగిందని 100 ,200 మంది గ్రూప్ సభ్యుల ముందు నన్ను అవమానించడం జరిగిందని, దానికి మా అధ్యక్షుడైన చక్రం అతను పెట్టిన మెసేజ్ కు వత్తాసు పలుకుతూ తను కూడా వారికి సపోర్ట్ చేయడం జరిగిందనీ. నేను మరుసటి రోజు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ వెళ్లి ఎస్ఐ ని కలవడంతో ఆ గ్రూపులో ఉన్న ఫొటోస్, చాటింగ్ వెంటనే తీసుకురావాలి అని చెప్పడంతో వెంటనే నేను తీసుకొచ్చి ఇవ్వడం జరిగింది, నేను ఫిర్యాదు ఇచ్చి పది రోజులు అవుతున్న ఇంతవరకు వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేరనీ దయచేసి పట్టణ సిఐ, జిల్లా ఎస్పీ వెంటనే వారి పైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని కోరుతున్నాను అన్నారు. వీరితో నాకు ప్రాణహాని ఉందనీ, నాకు ఏదైనా అయితే దానికి కారణం ఈ ముగ్గురే. దయచేసి నాకు న్యాయం చేయగలరని కోరుతున్నానని తెలియజేయడం జరిగింది.



# జకోవిచ్, సబలెంకా శుభారంభం

పురుషుల సింగిల్స్

తొలి రౌండ్ లో జకోవిచ్ విన్

సబలెంకా చేతిలో రెబెకా మసారోవాను చిత్తు

రెండో రౌండ్‌కు దూసుకెళ్లిన అరెనా సబలెంకా

తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన మెద్వెదేవ్

బెంజమిన్ బోంజి చేతిలో ఘోర పరాజయం

ప్రతిష్టాత్మక గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో స్టార్ ప్లేయర్స్ నొవాక్ జకోవిచ్, అరెనా సబలెంకా, ఎమ్మా రాడుకా శుభారంభం చేశారు. 13వ సీడ్ డేనియల్ మెద్వెదేవ్‌కు మాత్రం బిగ్ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఈ రష్యా ఆటగాడు ఇంటిదారి పట్టాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ 6-1, 7-6(7/3), 6-2 తేడాతో విజయం సాధించారు. రెండో సెట్‌లో జకోవిచ్ కాస్త తడబడినప్పటికీ.. తన అనుభవాన్ని ఉపయోగించి గట్టెక్కాడు. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో జకోవిచ్.. అమెరికా ప్లేయర్ జాకరీ స్వజ్దాతో తలపడనున్నాడు.మాజీ ఛాంపియన్ రష్యా టెన్నిస్ స్టార్ డానిల్ మెద్వెదెవ్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఫ్రెంచ్ ఆటగాడు బెంజమిన్ బోంజి చేతిలో 6-4, 7-5, 6-7(5), 0-6, 6-4 తేడాతో ఓటమి పాలయ్యాడు. ఇతర పురుషుల సింగిల్స్ విభాగంలో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) గెలుపు బోణీ కొట్టాడు. ఇతర పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) శుభారంభం చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో షెల్టన్ 6-3, 6-2, 6-4 తేడాతో ఇగ్నాసియో బుసె(పెరూ)ను ఓడించాడు. 16వ సీడ్ జాకుబ్ మెన్‌సిక్(చెక్ రిపబ్లిక్)7-6/(7/5), 6-3, 6-4తో నికోలస్ జారీ(చిలీ)పై, 18వ సీడ్ దేవిడోవిచ్ ఫొకినా(స్పెయిన్) 6-1, 6-1, 6-2తో అలెంగ్జాండర్ షెవ్‌చెంకో(కజకిస్థాన్)పై నెగ్గి రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టారు.మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్, డిఫెండింగ్ ఛాంపియన్ అరెనా సబలెంకా రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరిగిన తొలి రౌండ్‌లో సబలెంకా 7-5, 6-1 తేడాతో స్విస్ టెన్నిస్ స్టార్ రెబెకా మసారోవాను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో రష్యాకు చెందిన పోలినాకు డెర్మెటోవాపై విజయం సాధించారు. 2021 యూఎస్ ఓపెన్ విజేత ఎమ్మా రాడుకా 6-1, 6-2తో ఇనా షిబహారా(జపాన్)పై గెలుపొందింది. 62 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రాడుకా రెండు ఏస్‌లు సంధించింది. మరోవైపు షిబహారా ఐదు డబుల్ ఫాల్ట్‌లతో పాటు 36 అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుంది.

# ఎన్నో విషయాల్లో కోహ్లీ కంటే ముందున్న పుజారా



చతేశ్వర్ పుజారా ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో అత్యధిక బంతులు ఎదుర్కొన్న భారతీయ బ్యాటర్. పూజారా 16 మార్చి 2017న రాంచీలో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో 525 బంతులు ఎదుర్కొన్నాడు. అందులో భాగంగా ఏకంగా 672 నిమిషాల పాటు బ్యాటింగ్ ఉన్నాడు. ఈ జాబితాలో అతని తరువాత రాహుల్ ద్రావిడ్ (495 బంతులు) ఉన్నాడు.చతేశ్వర్ పుజారా ఫస్ట్ క్లాస్ క్రికెట్లో అత్యధిక డబుల్ సెంచరీలు సాధించిన భారత బ్యాటర్. అతను తన కెరీర్లో మొత్తం 18 డబుల్ సెంచరీలు చేశాడు. ఓవరాల్ జాబితాలో పుజారా నాల్గవ స్థానంలో ఉన్నాడు. మొదటి స్థానంలో డాన్ బ్రాడ్‌మన్ ఉండగా.. ఆయన పేరిట 37 డబుల్ సెంచరీలు ఉన్నాయి.టెస్ట్ మ్యాచ్ విజయాలలో అత్యధికంగా 50ం స్కోర్లు చేసిన 3వ భారత క్రికెటర్ చతేశ్వర్ పుజారా. ఈ విషయంలో విరాట్ కోహ్లీ కంటే పుజారానే ముందున్నాడు. అతను మొత్తం 36 సార్లు భారత విజయాలలో 50 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. విరాట్ భారత్ నెగ్గిన టెస్టుల్లో 30 సార్లు 50 ప్లస్ స్కో చేశాడు. ఈ జాబితాలో తొలి స్థానంలో సచిన్ టెండూల్కర్ (44), రాహుల్ ద్రవిడ్ (38) రెండవ స్థానంలో ఉన్నాడు.చతేశ్వర్ పుజారా గత 40 సంవత్సరాలలో ఒక టెస్ట్ మ్యాచులో మొత్తం 5 రోజులు బ్యాటింగ్ చేసిన ఏకైక భారత క్రికెటర్. 2017లో అతను శ్రీలంక జట్టుతో మ్యాచ్ లో అన్ని రోజులు బ్యాటింగ్ చేశాడు. క్రికెట్ చరిత్రలో అలా చేసిన రెండవ భారతీయుడు. ఇప్పటివరకు కేవలం 13 మంది బ్యాటర్లు మాత్రమే ఈ ఘనత సాధించారు.దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాలలో అత్యధిక టెస్ట్ విజయాలు సాధించిన భారత క్రికెట్ జట్టులో సభ్యుడు చతేశ్వర్ పుజారా. అతను 11 సార్లు సెన దేశాలలో విజయం సాధించిన జట్టులో భాగస్వామిగా ఉన్నాడు. ఈ జాబితాలో పుజారా తర్వాత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, అజింక్యా రహానే, రిషబ్ పంత్, కెఎల్ రాహుల్ ఉన్నారు. వీరందరూ 10-10 సార్లు సెన దేశాలలో గెలిచిన భారత జట్టులో సభ్యులుగా ఉన్నారు. చతేశ్వర్ పుజారా ఆగస్టు 24, 2025 న క్రికెట్ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించారు. కెరీర్లో మొత్తం 103 టెస్ట్ మ్యాచ్‌లాడిన పుజారా 43.60 సగటుతో 7195 పరుగులు సాధించాడు. చేశాడు. 5 వన్డేలు ఆడిన పుజారా 51 పరుగులు చేశాడు.



# డ్రీమ్ 11తో బీసీసీఐ ఒప్పందం రద్దు

చేజారిన రూ.358 కోట్ల

విలువైన ఒప్పందం

భారత క్రికెట్ జట్టుకు ప్రధాన స్పాన్సర్‌గా ఉన్న ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్ 11తో బీసీసీఐ సంబంధాలు తెంచుకుంది. తాజాగా పార్లమెంట్‌లో ఆమోదం పొందిన "ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్ %-% 2025" నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా అధికారికంగా ప్రకటించారు. "భవిష్యత్తులోనూ ఇలాంటి సంస్థలతో ఒప్పందాలు చేయమని బీసీసీఐ ఖరారు చేసింది" అని ఆయన స్పష్టం చేశారు.బైజూస్ స్థానంలో 2023లో డ్రీమ్ 11 టీమ్ ఇండియాకు ప్రధాన స్పాన్సర్‌గా ముందుకొచ్చింది. రూ.358 కోట్ల విలువైన మూడేళ్ల ఒప్పందం బీసీసీఐతో కుదుర్చుకుంది. అయితే కొత్త చట్టం నేపథ్యంలో మధ్యలోనే డ్రీమ్ 11 వెనక్కి తగ్గింది. ఒప్పంద నిబంధనల ప్రకారం చట్టపరమైన కారణాలతో రద్దు చేసుకుంటే జరిమానా విధించరాదన్న షరతు ఉండటంతో బీసీసీఐ ఎలాంటి పెనాల్టీ విధించలేదు. రాబోయే సెప్టెంబర్ 9న యూఏఈలో ప్రారంభమయ్యే ఆసియా కప్ ముందు టీమ్ ఇండియాకు కొత్త ప్రధాన స్పాన్సర్ అవసరమైంది. ఇందుకోసం త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నట్టు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా డ్రీమ్ 11 ప్రస్తుతం పలు ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కూడా స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. అయితే కొత్త చట్టం కారణంగా ఆ ఒప్పందాలు కూడా రద్దు కానున్నాయనే చర్చ జరుగుతోంది.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత శుక్రవారం ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపారు. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందిన ఈ బిల్లు ద్వారా ఆన్‌లైన్ మనీ గేమ్స్ పూర్తిగా నిషేధం కానున్నాయి. నైపుణ్యం , అదృష్టం లేదా రెండింటిపైన ఆధారపడి ఉన్నా డబ్బుతో జరిగే గేమ్స్ నిషేధం కిందకే వస్తాయి. ఈ చట్టంతోపాటు ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, ఆర్థిక లావాదేవీలకు కూడా నిషేధం విధించబడింది. ప్రభుత్వం లక్ష్యం ఈ-స్పోర్ట్స్‌ను ప్రోత్సహించడం. ఇంతకుముందు చట్టబద్ధ గుర్తింపు లేని ఈ రంగానికి ఇప్పుడు అధికారిక మద్దతు లభించనుంది. యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ-స్పోర్ట్స్ పోటీలకు సహకారం అందించనుంది. అదనంగా, ఆన్‌లైన్ సోషల్ గేమ్స్‌ను ప్రోత్సహించనుంది.ఆన్‌లైన్ మనీ గేమింగ్ కారణంగా వ్యసనాలు, ఆర్థిక నష్టాలు, ఆత్మహత్యలు వంటి తీవ్రమైన పరిణామాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లుతో ఆ సమస్యలు నివారించవచ్చని నమ్ముతోంది. మొత్తం మీద ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుతో డ్రీమ్ 11-బీసీసీఐ ఒప్పందం రద్దు కాగా భవిష్యత్తులో భారత క్రికెట్ జట్టుకు కొత్త ప్రధాన స్పాన్సర్‌గా ఎవరు ముందుకు వస్తారన్నది ఆసక్తికరంగా మారింది.మరోవైపు, టీమ్?ఇండియాకు టైటిల్ స్పాన్షర్‌గా వ్యవహరించబోమని డ్రీమ్ ఎలవన్ బీసీసీఐకు సమాచారం పంపినట్లు తెలిసింది. ఆన్‌లైన్ గేమ్స్‌ను నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ చట్టం-2025ను తీసుకురావడంతో డ్రీమ్ ఎలవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే డ్రీమ్ ఎలవన్ భారత్‌లో తన కార్యకలాపాలను నిలిపివేసింది. 2023-26 మధ్య టీమిండియా ఆడే మ్యాచ్‌లకు టైటిల్ స్పాన్షర్‌గా వ్యవహరించేందుకు డ్రీమ్ ఎలవన్ బీసీసీఐతో 358 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం నుంచి మధ్యలోనే వైదొలిగినా డ్రీమ్ ఎలవన్, బీసీసీఐకి భారీ పెనాల్టీ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిసింది. ఆన్‌లైన్ గేమ్స్‌పై కేంద్ర ప్రభుత్వం నియంత్రణ విధిస్తే మధ్యలోనే తప్పుకునేలా ఒప్పందంలోని నిబంధనలు ఉండటమే అందుకు కారణం. ఐపీఎల్‌లో ఫాంటసీ పార్ట్‌నర్‌గా ఉన్న మై 11 సర్కిల్ కూడా తప్పుకునే అవకాశం ఉంది. ఏటా ఆ సంస్థ బీసీసీఐకి 125 కోట్లు చెల్లిస్తోంది.

# ఆసియా కప్ 2025లో పటిష్టంగా భారత్ బ్యాటింగ్



టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు. యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ,అక్షర్ పటేల్ పవర్ హిట్టర్‌లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు.శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో ఐపీఎల్ 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.



# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో బాలయ్యకుచోటు


## ప్రశంసలు కురిపించిన సినీ, రాజకీయ ప్రముఖులు

## మరెన్నో మైలురాళ్లు చేరుకోవాలని పవన్ ఆకాంక్ష



భారతీయ సినిమా రంగంలో 50ఏళ్ల అసాధారణ ప్రయాణాన్ని పురస్కరించుకుని అగ్ర కథానాయకుడు బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. లండన్‌కి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో ఆయనకి చోటు- దక్కింది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఈ గౌరవాన్ని పొందిన తొలి నటుడు ఆయనే. ఈ ఘనతని పురస్కరించుకుని ఈ నెల 30న హైదరాబాద్‌లో బాలకృష్ణను సత్కరించనుంది వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈవో సంతోశ్ శుక్లా స్పందిస్తూ... నటుడిగా బాలకృష్ణ ఘనమైన వారసత్వాన్ని, హిందూపురం శాసనసభ్యుడిగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్‌గా ప్రజలకు అందించిన సేవల్ని ప్రశంసించారు. బాలకృష్ణ గొప్పతనం వెండితెరని మించి విస్తరించిందని, ఆయన అంకితభావం, సామాజిక సేవ స్ఫూర్తిదాయకం అన్నారు. అరుదైన ఈ గౌరవాన్ని పురస్కరించుకుని బాలకృష్ణకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో పాటు- పలువురు ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ సినీ రంగానికి చేసిన సేవలకుగానూ భారత ప్రభుత్వం కొన్ని నెలల కిందే పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' చిత్రంలో నటిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటు-డు పవన్ కల్యాణ్ సైతం సోషల్ మీడియా ద్వరా బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సినిమాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా.. ఆయన తన పోస్టులో బాలనటుడిగా తెలుగు చలన చిత్ర రంగంలోకి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నట వారసుడిగా అడుగుపెట్టి జానపదాలు, కుటుంబ కథా చిత్రాలు, యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ, నట జీవితంలో 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న తరుణంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు- సాధించిన ప్రముఖ నటులు, హిందూపురం ఎమ్మెల్యే పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఆయన మరిన్ని సంవత్సరాలు తన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.

# షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిస్




కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ షెడ్యూల్‌లో పాల్గొంటు-న్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి. టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ప్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# పరదాలో తప్పులు వెదకడం సరికాదు నటి అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కంద్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు. సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట్ సినిమా రాలేదని అనుకుంటు-న్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# తల్లిదండ్రులు కాబోతున్న రాఘవ్,పరిణీతీ చోప్రా






ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా, బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా దంపతులు తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. త్వరలోనే తమ ఇంట్లోకి పండంటి బిడ్డ రాబోతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇరువురూ చేతులు పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. 'మా చిన్ని ప్రపంచం.. త్వరలో మా జీవితాల్లోకి రాబోతోంది' అంటూ రాసుకొచ్చారు. దీంతో అభిమానులు, బాలీవుడ్ తారలు వీరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవల వీరు పాల్గొన్న కపిల్ షోలో మాట్లాడుతూ.. త్వరలోనే గుడ్ న్యూస్ చెబుతామని క్లూ ఇచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా - పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పుర్‌లోని లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్ల్'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.